ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74005
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం★★

Regd. A-309.

ఆంధ్రభూమి చందారేట్లు

	హామీద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

న్యాయాలు 50 అంగుళాల వరకు 5 కాలం అంగుళానికి	4-00
కంప్యూటరు 100 అంగుళాల 12 నెలలకు	3-00
కంపెనీలు పెండర్లు, కొటేషనులు	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4-00

సంపుటి 3: సంచిక 352 * సికిందరాబాద్ 27-9-1963 శుక్రవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

110733

రాష్ట్ర కాంగ్రెస్‌లో సామరస్య సాధనకై శ్రీ చవాన్ చర్చలు

ముఖ్యమంత్రి, పి.సి.సి. అధ్యక్ష పదవుల పంపిణీ విషయంలో ఉభయ వర్గాలు తమ పట్టు వీడని పరిస్థితి

సంప్రతింపులు నేడు కూడా కొనసాగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్, 26

రాష్ట్ర కాంగ్రెస్ ఎదుర్కొంటున్న సంస్థకు సంబంధించిన కొన్ని చిక్కు సమస్యలను పరిష్కరించడానికి ఒక మార్గాన్ని కనుగొనే నిమిత్తం, కేంద్ర రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు ఇక్కడ అధికార పక్షనాయకులతోను, ప్రతికూల వర్గ నాయకులతోను, వేర్వేరుగా చర్చలు జరిపారు.

రక్షణ మంత్రి నేటి సాయంత్రం మొదట రాజ్ భవన్‌లో, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రణాళిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డితో చర్చలు జరిపారు. ఆ తరువాత ఆయన ప్రతికూల వర్గనాయకులను చర్చలకు పిలిపించారు. శ్రీయుతులు పీడకల రంగారెడ్డి, యస్. బి పి. పట్టాభిరామారావు, వి. బి. రాజు, మంత్రి వెంకటరాజు, చంగల్వరాయుడు ఈ చర్చలలో ప్రతికూల వర్గ ప్రతినిధులుగా పాల్గొంటున్నారు.

శ్రీ చవాన్ రేపు కూడా ఉభయ వర్గాల ప్రతినిధులతో చర్చలు కొనసాగిస్తారు. రేపు సాయంత్రం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్ళవలసి ఉన్నది.

శ్రీ చవాన్ నేటి ఉదయం బొంబాయి నుండి ఇక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, హోం మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీయస్. రామచంద్రారెడ్డి, ఇతర మంత్రులు, ఆయనకు స్వాగతమిచ్చారు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, పి సి. కార్యదర్శులు శ్రీయుతులు జె. చొక్కారావు, పి. వెంకటరావు, శ్రీయుతులు వి బి. రాజు పీడకల రంగారెడ్డి, యస్. బి. పి. పట్టాభిరామారావు, మంత్రి వెంకటరాజుకూడా విమానాశ్రయానికి వచ్చారు.

శ్రీ చవాన్, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యను కలుసుకొని మాట్లాడడానికి ముందు, ఉభయ వర్గాల మధ్య తక్కువ యోగ్యమైన ప్రాతిపదికపై ఉన్న నేమోకమగాని నిమిత్తం, ప్రతికూల వర్గ నాయకులను పిలవనంపారు. అయితే, అప్పుడు ఆయన ప్రతికూలవర్గ నాయకులతో జరిగిన చర్చలు ఫలప్రదం కాలేదు.

ముఖ్యమంత్రి పదవిని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని, ఇరు వర్గాల మధ్య పంపిణీ చేస్తేనే సంస్థలో స్థిరమైన సామరస్యభావం కుదరదనికి అవకాశం ఉన్నదనే విషయం పైకి ఇరువైపు ప్రతికూల వర్గ నాయకులు స్పష్టంగా పేరారని తెలుస్తున్నది.

(శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి తమకు ఒకరు పి. పి. సి. అధ్యక్షుడుగా ఉండాలని ప్రతికూల వర్గం వారు కోరుకున్నారు.

సంస్థకూ కానవనక విభాగానికి మధ్య సామరస్య సంబంధాలు కొనసాగవలె

(మిగతా 8వ పేజీలో)

పర్మిజులతో పరాచకం!

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26

రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ ప్రసంగిస్తూరంటూ కారి యెత్తున విచారం చేసిన బహిరంగ సభను సమావేశకర్తలు వర్షం కురిసిందనే కారణంతో రద్దు చేశారు. ఉభయం పూట పెట్టిన రెండు గంటలకు సైగా వర్షం కురిసినప్పటికి మధ్యాహ్నాన్ని కల్లా ఆకాశంలో మేఘాలు తొలగి తక్కువగా ఎండ కాయడం ప్రారంభించినది. కాబట్టి వాతావరణం చాలా అనుకూలంగా ఉన్నందున రక్షణ మంత్రి ప్రసంగం వినడానికి సాయంకాలం 6 గంటలకు ముందే ప్రజానీకం గిడ్డి కోటికి జరంతండోపతండాలుగా వచ్చి ఆ చిన్న అట్టముక్కపై ప్రసంగించిన ప్రకటనచూచి నిరాశతెంది తిరిగి వెళ్ళారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, చివరకు కానవ సభ్యులకు కూడా సభరద్దయినట్లు అక్కడికి వస్తే కాని తెలియదు. కనీసం ఇద్దరు కానవ సభ్యులు సభాస్థలికివచ్చి తిరిగి వెళ్లారు.

నగరంలో ఇదివరకెన్నడూ ఒక ప్రముఖుడు ప్రసంగించవలసిన బహిరంగసభను ఈ విధంగా రద్దు చేయడం జరగలేదు. నిజంగా వర్షంలో నిలబడి కూడా నగర ప్రజలు తమ అభిమాన నాయకుల ప్రసంగాలువిన్న సందర్భాలు ఈ సమయంలో పలువురు జ్ఞాపకంచేసుకున్నారు. ఎప్పుడో కురిసిన వర్షం పేరుతో సభను రద్దుచేసి పడుట సమావేశకర్తలను విమర్శించని వారు లేరు.

ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధికి చట్టబద్ధమైన పరిపాలనావశ్యకత

మద్రాసు హైకోర్టులో రాజమన్నార్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్రపతి ఉద్ఘాటన

మద్రాసు, సెప్టెంబరు 26 (పి.టి.ఐ)

బాల్యదశలోఉన్న ప్రజాస్వామ్యం సమర్థవంతమైనదిగా వృద్ధి చెందాలంటే చట్టబద్ధమైన పరిపాలనము కావాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. నిజానికి దేశంలో చట్టబద్ధమైన పరిపాలనము అత్యంతశ్రద్ధగా కావాడవలసిన అవసరం వేడుస్థంగా ఇదివరకెన్నడూ లేదని ఆయనభావించారు.

ఇక్కడి హైకోర్టు ఆవరణలో మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు. శ్రీ రాజమన్నార్ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన తొలి భారతీయుడు

రాష్ట్రపతి ఇలా అన్నారు: సాగరత సమాజంలో సమాజపు సాగరత స్వరూపానికి దోహదం చేసేవి చట్టాలే. చట్టాలను, ధర్మసిద్ధాంతాన్ని సమస్త మానవులకన్న ఇతర సమస్త విషయాలకన్న ఉత్కృష్టమైనదిగా భావించాలి."

న్యాయ పరిపాలనము భయపడుపాలకులు అతీతంగా నిర్వహించవలసిన అవశ్యకతను ఉద్ఘాటిస్తూ ఆయన ఇలా అన్నారు: మీరు నిర్వహించవలసినదల్లా వ్యక్తిగతమైనది సామాన్యమైన న్యాయమే, దేశంలో ఈ న్యాయాన్ని కావాడగలగాలంటే అధికార స్థానాలను ఆక్రమించే వ్యక్తులు నిజాయితీ పరులు, నిష్పాక్షికులు అయి ఉండాలి."

న్యాయ నిర్వాహకులు రాజకీయ, లేదా కానవేతరలంకాలలో కొట్టుకొని పోరాదు.

"బాల్యదశలో ఉన్న ప్రజాస్వామ్యం సమర్థవంతమైనదిగా వృద్ధిచెందాలంటే చట్టబద్ధమైన పరిపాలనను కావాడటం అత్యవసరం. డాక్టర్ రాజమన్నార్ ఈ విషయంలో మహత్తరమైన సంప్రదాయాలు నెలకొల్పడం నాకు అత్యంత ఆనందకరంగా ఉన్నది."

డాక్టర్ పి. వి. రాజమన్నార్ విగ్రహం, ప్రాంతాలయ కమిటీవారు బహూకరించిన ఈ కాంస్య విగ్రహాన్ని మద్రాసు హైకోర్టులో తొలి భారతీయ న్యాయమూర్తి డాక్టర్ ముత్తుస్వామి అయ్యరి విగ్రహానికి ముందు ప్రతిష్ఠిస్తారు.

న్యాయమూర్తిగా డాక్టర్ రాజమన్నార్ అసమాన ప్రతిభను ప్రశంసిస్తూ రాష్ట్రపతి రచయితగా కూడా తెలుగు సాహిత్యరంగంలో ఆయన ఉన్నత స్థానాన్ని సంపాదించారన్నారు. తమ పదవీ విరమణ అనంతరం కాలాన్ని ఆయన తెలుగు సాహిత్యాన్ని సంపన్నం చేయడానికి వినియోగిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

అసోం ట్రంక్ రోడ్ వద్ద జీప్ ప్రమాదం

మధ్యప్రదేశ్ పోలీసు సుబేదారు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

కోల్కొట్టా, సెప్టెంబర్ 26 (పి.టి.ఐ)

అమెరికా వెళ్ళుతున్న మధ్యప్రదేశ్ పోలీసుజీప్ ఇక్కడికి సుమారు 11 మైళ్ళ దూరాన గల అస్సాం ట్రంక్ రోడ్ మీద ఉన్న కాకతీనది వంతెనవద్ద ఒకట్రక్కు నిన్న ఢీకొన్నది. ఈ ప్రమాదంలో జీప్‌లోఉన్న ఒక పోలీసు సుబేదారు మృతిచెందాడు. మరో ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వాగాలాండ్ లోని చాంగ్ టాంగియా స్థానంలో ఈ సుబేదారు నివసిస్తున్నాడు.

ప్రమాదంలో జీప్ పూర్తిగా దెబ్బతిని పోయినప్పటికి దాని డ్రైవరు సురక్షితంగా బయటపడాడు. గాయపడ పోలీసులను చికిత్సనిమిత్తం వెంటనే కోల్కొట్టా సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

తర్వాత పోలీసు అధికారులు ట్రక్కుకు స్వాధీనంచేసుకొని ట్రక్కు డ్రైవరును అరెస్టుచేసారు.

రస్క్, విజయలక్ష్మి చర్చలలో కాశ్మీర్ సమస్య ప్రస్తావన

నిమిత్తం, న్యూయార్క్, సెప్టెంబరు 26 నిన్న శ్రీమతి విజయలక్ష్మి పండిత, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ జరిపిన చర్చలలో కాశ్మీర్ సమస్య కూడా ప్రస్తావనకు వచ్చినట్లు అమెరికన్ వర్గాల ద్వారా తెలుస్తున్నది. కాశ్మీర్ సమస్యపట ఇండియా వైఖరిని శ్రీమతి విజయలక్ష్మి పండిత పునరుద్ఘాటించారని తెలుస్తున్నది. ఒక ఒప్పందానికి రావడానికి ఇండియా తనవిధాల యత్నించగా, ఇండియా ప్రతిపాదనలను, పైనాపై ఆశలు పెట్టుకోవడం వల్లను, పరిస్థితులు పాకిస్థాన్ పాకిస్థాన్ తగ్గుచేసిందని డీన్ రస్క్‌కు అమెరికన్ వారని కూడా తెలుస్తున్నది.

నిజాంసాగర్ వద్ద కొత్త కాలువ ద్వారా 5 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, సెప్టెంబరు 26

నిజాంసాగర్ వద్ద 20 అడుగుల దూరాయిల వ్యయముతో ఒక కొత్త కాలువ నిర్మించి, దాని ద్వారా 5 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే పథకాన్ని విద్యుచ్ఛక్తి బోర్డు తయారుచేసినదని, యిది మరుసటి 6 నెలలలో పూర్తి కావచ్చునని, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావు సోమవారం నాడు నిజామాబాదు విశ్రాంతినిలయం వెల్లడించారు. నిజాంసాగర్ వద్ద 25 వేల కిలోవాట్ల విద్యుదుత్పత్తి ఆనకట్టలు ప్రస్తుతం ఉన్న కాల్వలు తగినంత వెడల్పు లేనందున నిస్తుతానికి 10 వేల కిలోవాట్ల శక్తి మాత్రమే ఉత్పత్తి అవుతున్నదని శ్రీ నర్సింగరావు అన్నారు.

నిజామాబాదు జిల్లాలోని 1300 గ్రామాలలో 75 గ్రామాలకే విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడుతున్నది.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో గలభా

ఆరిసెన్స్‌పట అసమ్మతి తెలిపేతీర్మానంపై చర్చ వాయిదా

లక్నో, సెప్టెంబరు 26 (పి. టి. ఐ)

జిల్లా పరిషత్ ఆరిసెన్స్‌పట్ల అసమ్మతి తెలుపుతూ ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన తీర్మానంపై చర్చను వచ్చే సోమవారం వాటికి డిప్యూటీ స్పీకరు వాయిదా వేసారు.

ఈ తీర్మానం ప్రతిపాదించిన వారిలో ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ శారద బక్సింగ్ కూడా ఉన్నారు.

ప్రస్తుత సమావేశం ఎప్పటినుండి ప్రారంభమైన దనే విషయంపై ఇండిపెండెంట్ సభ్యుడు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై సభ నిర్ణయం గైకొంటే తప్ప జిల్లా పరిషత్ ఆరిసెన్స్ గురించి చర్చించరాదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

అసెంబ్లీ సమావేశం ఈ నెల 16 వ తేదీనుండి ప్రారంభమైనదా లేక 23 వ తేదీనుండి ప్రారంభమైనదా అనే విషయంపై చర్చ జరపవుతున్నందువల్ల తీర్మానంపై సభ చర్చ జరపడానికి వీలు లేదని శ్రీ శుక్లా అన్నారు.

సభ పరిశీలిస్తున్న సమస్య ఆశయము తీర్మాన ఆశయమూ కూడా ఆర్డినెన్స్ సమీక్షించవలసిన అగత్యమేమి పడ్డదో తెలియదు పేర్కొంటూ భోపాల్ జాతీయ మహాసభ చేసిన నిర్ణయాలను దృఢ నిశ్చయంతో అమలు పరచాలని శాసనసభ్య వర్గం ఈ తీర్మానం ద్వారా అదేశించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పూర్వపు "వ్యతిరేకులైన" శ్రీ భోపాల్ మహాసభలో స్వతంత్ర "నిశిత ప్రతికూల వైఖరి" పార్టీ విధానంగా ప్రజాసోషలిస్టు పార్టీ స్వీకరించింది.

ఆచార్య కృపలానీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని లోక్ సభలోని పి. యస్. పి సభ్యులు సమర్థించారు.

కార్యవర్గం ఈ నిర్ణయం గైకొన్న మరుక్షణమే రాజ్యసభ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యత్వానికి, తదితర కమిటీల సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

కార్యవర్గం ఇట్టి నిర్ణయం గైకొనడం దురదృష్టకరమని ఒక సభ్యుడు వ్యాఖ్యానించాడు.

పార్టీ కైర్మన్ శ్రీ యస్. యం. జోషి కూడా శ్రీ మెహతా చర్యపట్ల అసమ్మతిని ప్రకటించినట్లు తెలుస్తున్నది.

తీర్మానానికి అనుకూలంగా వోటు చేసిన వారిలో లోక్ సభలో పి. యస్. పి నాయకుడు శ్రీ మధుదండవాతే, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్, పార్లమెంటు సభ్యుడు శ్రీ హేమ్‌బరువా, శ్రీ తిలోక్ సింగ్ ముఖ్యులు పార్లమెంటు సభ్యులు శ్రీ గంగాశరణ సిన్హా, శ్రీ భాఫ్ పాయి, శ్రీ రోహిత్ దేవ్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ ముల్కా గోవిందరెడ్డి, శ్రీ పరీద్ అన్సారీ పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ కే కే మీనన్ కార్యవర్గ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

శ్రీ మెహతా దేశంలో లేనప్పుడే ఇదంతా జరగడం విచారకరమని ఒక సభ్యుడన్నారు.

అశోక్ మెహతా చర్యపట్ల పి.ఎస్.పి. అసమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (యుఎన్ఐ)

పానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ పదవిని స్వీకరిస్తున్న శ్రీ అశోక్ మెహతాపై పరిచర్య గైకొనాలనే విషయంలో ఎట్టి నిర్ణయం గైకొనకుండా ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం నేడిక్కడ ముగిసినది.

పార్టీ నేడు జారీచేసిన తీర్మానం అస్పష్టమైనదనడంలో "ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధి వర్గ సభ్యత్వాన్ని, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ పదవిని అంగీకరించడంలో శ్రీ అశోక్ మెహతా దృక్పథానికి, పార్టీ దృక్పథానికి స్పష్టమైన వైరుధ్యం ఉన్నదని" ప్రకటించినది.

న్యూయార్క్‌కు బయల్దేరి వెళ్ళేముందు శ్రీ అశోక్ మెహతా పత్రికా గోష్ఠిలో పరిచయడానికి సభ్యులకు స్వేచ్ఛ నిచ్చాలని పార్టీ నాయకులకు చెప్పారు.

శ్రీ అశోక్ మెహతా విన్నయాన్ని ప్రజా సోషలిస్టు పార్టీ విధానాలకు సమన్వయ పరచే మార్గమేదీ జాతీయ కార్యవర్గానికి కానరాలేదని ఆతీర్మానం ప్రకటించినది.

ఈ దృక్పథాన్ని సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను శ్రీ అశోక్ మెహతాకు ఆయన నిష్క్రమణకు ముందు తెలుపుటకే నిమిత్తం పంపించారని తెలుస్తున్నది.

కేటి సమావేశానికి కార్యవర్గ సభ్యులు 9 మంది, శ్రీ హరీంద్ర నాథ్, శ్రీ త్రిలోక్ సింగ్ సహా ప్రత్యేకాహ్వానితులు 18 మంది హాజరైనారు.

శ్రీ మెహతా వ్యవహారంపై పి. యస్ పి కార్యవర్గం సుమారు 12 గంటలపాటు చర్చించిన తరువాత 130 పదాలుగల తీర్మానాన్ని ఆమోదించింది.

రాజకీయ పరిస్థితినిగూర్చి పరికోత్తగా సమీక్షించవలసిన అగత్యమేమి పడ్డదో తెలియదు పేర్కొంటూ భోపాల్ జాతీయ మహాసభ చేసిన నిర్ణయాలను దృఢ నిశ్చయంతో అమలు పరచాలని శాసనసభ్య వర్గం ఈ తీర్మానం ద్వారా అదేశించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పూర్వపు "వ్యతిరేకులైన" శ్రీ భోపాల్ మహాసభలో స్వతంత్ర "నిశిత ప్రతికూల వైఖరి" పార్టీ విధానంగా ప్రజాసోషలిస్టు పార్టీ స్వీకరించింది.

ఆచార్య కృపలానీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని లోక్ సభలోని పి. యస్. పి సభ్యులు సమర్థించారు.

కార్యవర్గం ఈ నిర్ణయం గైకొన్న మరుక్షణమే రాజ్యసభ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యత్వానికి, తదితర కమిటీల సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

కార్యవర్గం ఇట్టి నిర్ణయం గైకొనడం దురదృష్టకరమని ఒక సభ్యుడు వ్యాఖ్యానించాడు.

పార్టీ కైర్మన్ శ్రీ యస్. యం. జోషి కూడా శ్రీ మెహతా చర్యపట్ల అసమ్మతిని ప్రకటించినట్లు తెలుస్తున్నది.

తీర్మానానికి అనుకూలంగా వోటు చేసిన వారిలో లోక్ సభలో పి. యస్ పి నాయకుడు శ్రీ మధుదండవాతే, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్, పార్లమెంటు సభ్యుడు శ్రీ హేమ్‌బరువా, శ్రీ తిలోక్ సింగ్ ముఖ్యులు పార్లమెంటు సభ్యులు శ్రీ గంగాశరణ సిన్హా, శ్రీ భాఫ్ పాయి, శ్రీ రోహిత్ దేవ్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ ముల్కా గోవిందరెడ్డి, శ్రీ పరీద్ అన్సారీ పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ కే కే మీనన్ కార్యవర్గ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

శ్రీ మెహతా దేశంలో లేనప్పుడే ఇదంతా జరగడం విచారకరమని ఒక సభ్యుడన్నారు.

చైనా కొత్త ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (పి. టి. ఐ)

దెమ్‌చోక్ ప్రాంతంలో భారత దళాలు చైనా భూభాగాన్ని "అతిక్రమించాయని" ఆరోపిస్తూ చైనా శేష సందేశాన్ని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ధ్రువపరచారు. చైనా ఆరోపణపై దర్యాప్తు జరుగుతున్నదని

దెమ్‌చోక్ భారత భూభాగంలో ఉన్నది. చైనా తెప్పే 1959 నవంబర్ 7 నాటి వాస్తవాధీన ప్రాంతరేఖకు కూడా దక్షిణంలో ఉన్నది.

చైనా ఇండియా సరిహద్దులో చైనీస్ ప్రాంతంపై భారతదళాలు "అతిక్రమణ" జరిపాయంటూ ఆ లేఖలో చైనా ఆరోపణ తెలిపినట్లు హాంగ్ కాంగ్ నుండి రాయిటర్ వార్త.

సెప్టెంబర్ 16వ తేదీన ఈ లేఖను పెకింగ్‌లో భారతరాయబార కార్యాలయానికి అందజేశారు. భారత సైనికులు అల్వారాకులు ఆగస్టు 18వ తేదీ వాడు దెమ్‌చోక్ గ్రామంలో ప్రవేశించారని గూఢచారి చర్యలు సాగించడానికి, స్థానిక ప్రజలను వేదించడానికి వారి చర్యకు అడ్డగిట్టారని చైనా ఆరోపించినది.

ఇటువంటి పలు సంఘటనలకు వ్యతిరేకంగా చైనీస్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలిపినప్పటికి భారత దళాలు అటువంటి అతిక్రమణలకు స్వస్తి చెప్పలేదని ఆ లేఖ ప్రకటించినది.

తిరిగి శ్రీ నెహ్రూ ప్రష్ట్రియులతో కైరాన్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 యు ఎన్ ఐ

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ ఢిల్లీకి ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలనుగురించి చర్చించడానికి నేడుతిరిగి ప్రధాని నెహ్రూను కలిశారు. పలువురు ఇతర కాంగ్రెస్ వారు కులను కూడా ఆయన కలిశారు.

తమ దృక్పథాన్ని వివరించడానికి పత్రికా విలేకరులు కాంగ్రెస్ వారు ప్రధానిని ఇంటర్వ్యూ కోరినట్లు తెలుస్తున్నది.

కైరాన్ నేటి సాయంత్రం చండీగఢ్ తిరిగివెళ్ళారు.

పొగతాగడానికి ఆసక్తి పుట్టినవారు, మీ సర్వస్వాన్ని దానికి కాపాడండి.
— జవహర్‌లాల్ నెహ్రూ
ఇతోధికముగా ఉత్పత్తి చేయండి
శరీరమునకు ప్రాణప్రదమైన రక్తము, ఎటువంటివో దారతేడుమునకు ఈనారు ఉత్పత్తి అటువంటివి. కర్మాగారాలలోనూ, వ్యవసాయక్షేత్రాలలోనూ ఎక్కువగా ఉత్పత్తి చేసినట్లయితే దేశానికి మరింత శక్తిని చేకూర్చుతున్నారన్నమాట.
రక్షణ శక్తిని పెంపొందించండి

ధూమపాన ఆచారం
లోకమంతా యాష్-ట్రేయేనా!
మీ చుట్టు ప్రక్కలగల ఏ వస్తువుల మీదనైనా సిగరెట్ బూడిదను దులపరాని మీ మర్యాదైన అలవాట్లు ప్రశంసనీయం. అన్‌ట్రే మీకు కనిపించక పోతే, దానిని ఆరుగుట చాలా మంచిది. కాలుచుండే పీకలను ఆర్పివెయ్యటంగాని మరెక్కడైనాగాని వేసి నొక్కుట, మూయుట, ప్రమాదకరం.
ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆప్లాదకరమైనవి
పనామా
Panama 20
గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
బొంబాయి-౨౦.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
Greens' Advtg

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, సెప్టెంబరు 26	
పారంభపు ధర	33—49
ముగింపు ధర	33—51

పంచాంగం
శుక్రవారం
27-9-1963

శ్రీ శోభకృత్ సంవత్సర దక్షిణ ఆశ్వయుజ శుద్ధ నవమి రాత్రి 8-34 వరకు పూర్వాషాఢ నక్షత్రం 4-44 వరకు, వర్జ్యం, రాత్రి 1-4 మొదలు 2-44 వరకు, హస్తా రాత్రి ఉదయం 9-49కి పారంభం.

వ్యాపారస్తులకు:- వెడి బంగారాలు కొనడం, ప్రత్తి మాలు తేజి. మాసెలు తేజి. ధాన్యాలు అపరాలు తేజి.

రైతులకు - పశువృద్ధికి, కోతలకు మంచిది.

మంచి చెడ్డలు:- మామూలువృత్తి వ్యాపారాలకు, లలిత కళలకు వేదాంత విచారణలకు మంచిది. అగ్రిమెంటుకు డబ్బు లావాదేవీలకు, అధికారుల దర్శనమునకు ప్రతికూలము.

అదృష్టసంఖ్యలు:- 6-9-1

ఆంధ్రభూమి

శుక్రవారం, సెప్టెం, 27-'63

వినియోగదారులకు సహకార సంఘాలు

వినియోగదారుల సహకార సంఘాల స్థాపన విషయంలో ఆర్థిక మంత్రి శ్రీబ్రహ్మానంద రెడ్డి తీసుకుంటున్న శ్రద్ధ అభినందించదగినది. నానాటికీ జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్య తరగతి వర్గాల వారి జీవితాన్ని దుర్భరం చేస్తున్న యీ రోజులలో, సహకార సంఘాలు కొంతవరకైనా తోడ్పడగలవు. వాటి స్థాపనకై రాష్ట్రంలో యిదివరకే కొంత కృషి జరిగింది. ఇంతవరకూ జరిగిన దానిని సమీక్షించి, అభివృద్ధి పథకాలను రూపొందించడానికి మొన్న ఆర్థికమంత్రి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశమై, ఎనమండుగురు సభ్యులతో కూడిన ఉప సంఘాన్ని నియమించారు. అందులో అధికార, అనధికార సభ్యులుభయులూ ఉన్నారు.

ధరలు అరికట్టే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వినియోగదారుల సహకార సంఘాలు స్థాపించడానికి సుమారు సంవత్సరం క్రితం కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకటించింది. అది ఎంతవరకూ అమలులో కొచ్చిందో, సాధించిన ప్రగతి ఏమిటో-వివరాలు తెలియవు. నిర్మాణాత్మకమైన యిలాంటి విషయాల గురించి కేంద్ర ప్రభుత్వం చేసే ప్రచారం తక్కువ. రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ఆ పథకాన్ని అమలు పరచాలని కేంద్రం తత్వం. బహుశా ఆ కృషిని సమీక్షించడానికే మొన్నటి సమావేశం జరిగి ఉండాలి.

రాష్ట్ర ప్రభుత్వం తన సిబ్బందీ సహాయార్థం సహకార సంఘాలను ఏర్పాటు చేసింది. వాటి స్థాపనలో ఆర్థిక మంత్రి చాలా సహాయం చేశారు. ప్రభుత్వ సిబ్బందీ సహకార సంఘాలు సక్రమంగా నడుస్తున్నాయని వింటున్నాము. ఇరవై జిల్లాల ప్రధాన నగరాలలోనూ, విజయవాడలోనూ అలాంటి సంఘాలు ఏర్పడాయట. పోగా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశించిన పథకాన్ననుసరించి ఆంధ్ర రాష్ట్రంలో యివ్వటికి తొమ్మిది సంఘాలు రిజిస్టరు అయాయని తెలుస్తున్నది. అందులో ఐదు క్రిందటి సంవత్సరం ప్రారంభమైన సెంట్రల్ స్టోర్స్; అవి ఆయా నగరాలలోని వాడలలో 61 డిపోలు తెరిచి మధ్యతరగతి ప్రజలకు జీవితావసర వస్తువులను అందిస్తున్నాయని తెలుస్తున్నది. పోగా గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం, యీ పథకాన్ని ప్రస్తుతం ఉన్న మార్కెటింగు సొసైటీల ద్వారా అమలు పరచడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమం యింకా ప్రారంభ దశలో ఉంది. చెయ్యవలసిన దంతా ముందే ఉన్నది.

శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఆ మధ్య విజయవాడలో, ఎన్ జీవోల సమావేశంలో ప్రసంగిస్తూ, వేతనాలు గడియ గడియకూ పెంచడం సాధ్యం కాదన్నారు. అంతవరకూ నిజం. ఆ సంగతి ఎన్ జీవోలే అంగీకరిస్తారు. కాని-రోజు రోజుకూ ధరలు ఆకాశాన్నంటే వరకూ పెరుగుతూండడం సామాన్య, మధ్యతరగతి వారికి జీవన్మరణ సమస్య. ఒక్క ప్రభుత్వ సిబ్బందీయే కాదు, సమాజంలోని అందరూ బాధ పడుతున్నారు. ఈ ధరల పెరుగుదలకు పన్నులొక్కటే కారణం కాదు. కొంతవరకూ వర్తక వాణిజ్య వర్గాల వారి అధిక లాభ తృష్ణ, సాంఘిక వ్యతిరేక ప్రవర్తన, కారణాలు. చక్కెర పంపిణీ విధానాన్ని ప్రయివేటు వర్తక వాణిజ్య వర్గాలు ఏ విధంగా స్వలాభానికి దుర్వినియోగం చేశాయో ప్రభుత్వానికీ ప్రజలకూ అనుభవ పూర్వకంగా తెలుసు; ప్రభుత్వాధికారులఅసమర్థతా, అవినీతీ, కొంత ఉండవచ్చు. ఏమైతేనేం-చివరకు బాధ అనుభవించింది ప్రజలు.

అన్ని రంగాలలోనూ ఉత్పత్తి బ్రహ్మాండంగా పెరిగిందని అమధ్య లోక్ సభలో శ్రీ గుల్జారీలాల్ నందా అంకెలతో సహా ఉద్ఘాటించారు. కావచ్చు, ఆయన అంకెలతో మనం పేచీ పడనక్కరలేదు. ముఖ్యమైనది ప్రజల అవసరాలకు తగినంతగా ఉత్పత్తి పెరిగిందా అనేది; పెరిగి పోతున్న జనాభాను లెక్కలోకి తీసుకుని, వారి అవసరాలను మదింపు చేసి, ఆ మేరకు ఉత్పత్తి పెరిగిందా అనేది నందా గారు చెప్పవలసి ఉంది, అలా సమృద్ధిగా ఉత్పత్తి జరుగుతూంటే ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? రూపాయి కొనుగోలు శక్తి ఎందుకు క్షీణిస్తున్నది?—అనే అంశాలను పరిశీలించాలి.

మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ; ఆహార పదార్థాలు, వస్త్రాలు, యితర జీవితావసర వస్తువులు — వీటి ఉత్పత్తీ యింకా ప్రయివేటు రంగంలోనే ఉంది. ప్రస్తుతానికి అలా ఉండడమే వాంఛనీయం. ఐతే, అవసరాలను ఉత్పత్తి అందుకోలేక పోతున్న యీ తరుణంలో, ధరల అదుపుదలకు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలి. వినియోగదారుల సహకారసంఘాలను ఏర్పాటు చేయడం ఆచర్యలలో ప్రధానమైనది. కేంద్ర ప్రభుత్వమూ, ప్లానింగు కమిషనూ— ఇంతవరకూ వాగ్దానాలతో కాలక్షేపం చేస్తున్న వి తప్ప, పరిస్థితి యొక్క తీవ్రతను గుర్తించడం లేదు. దీర్ఘకాలిక పథకాలను ఆలోచిస్తూ కూర్చోవడం కన్న, తక్షణ చర్యలను తీసుకోవడం ఎంతో అవసరం.

ప్రభుత్వసిబ్బంది సహాయంలో శ్రద్ధ తీసుకుని [illegible] కార సంఘాల స్థాపన [illegible] తోడ్పడిన ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు రాష్ట్ర వ్యాప్తంగా అలాంటి సంఘాలను అందరికీ సహాయకరంగా ఉండేటట్టు ఏర్పాటుచేయించడం అవసరం. ఐతే- సొసైటీలు ఏర్పడగానే సరికాదు: అవి స్వప్రయోజన పరుల చేతులలోపడిపోకుండా, సక్రమంగా పనిచెయ్యాలి.

రాజకీయ పర్యావలోకనం

భారతదేశంపై చైనా తిరిగి దాడిచేస్తుందా?

భారతదేశంమీద చైనా మళ్ళీ దాడి చేస్తుందా? ఈ దేశంలోనూ, విదేశాలలోనూ ఇదే తరచు వేస్తున్న ప్రశ్న. అయితే భారతదేశానికి సంబంధించినంతవరకూ యింతకన్న ముఖ్యమైన ప్రశ్నలు ఇవి: 1962 అక్టోబరులో భారతదేశంపై దండయాత్ర జరిపి, భారత ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన చైనా ఆ తీవ్ర స్థితిని పరిష్కరించి వేసినట్లేనా? చైనా మళ్ళీ దురాక్రమణ తలపెట్టదంటే, ఆ మాట నమ్మవచ్చునా? వీటికి భారతదేశపు సమాధానాలు "లేదు"- "కూడదు".

చైనా-భారత సరిహద్దు వెంబడి చైనా పాయుధ దళాలు, భారీయెత్తున నమీకరించటం, చాలావై విరీత్యంగానూ బోధ్యంగానూ ఉంది ఎప్పుడేం జరుగుతుందో తెలిసినటువంటి ఉద్రిక్తతగల శాంతి సరిహద్దులో ఉందిస్పుడు. చైనా తనదని చెప్పుకుంటున్న భూభాగంలోకి భారతదేశం చొచ్చుకొస్తున్నదంటూ, పెకింగ్ "ఆక్షేపణలు" పెచ్చుపెరగడం పెకింగ్ ప్రచారకులు, భారతదేశానికి వ్యతిరేకంగా, విషంకక్కుతూ ఉండటం ఇదంతా ఒక అశుభవాతావరణాన్ని కల్పిస్తోంది.

భారతదేశంపై మరోసారి పెద్ద పెట్టున దాడిచేయటానికి చైనా ముందుగా ఆలోచించి చేస్తున్న ఏర్పాట్లనే అనుకోవాలా వీటిని? సెప్టెంబరు, అక్టోబరు మాసాలు, తిరిగి రావటంతో, కండు చెదిరే హిమాలయోత్తుంగాలు మళ్ళీ యుద్ధరంగంగా మారతవేనా? ఇక్కడ జరిగే యుద్ధం, ఆసియాలో రెండు ఛెద్దరాజ్యాల సైనికుల మధ్య జరిగేది మాత్రమే కాదు, సర్వాకులసంఖ్య బాగా పెరిగిందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆగస్టు 16న పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. ఈ నెల 9న రక్షణ మంత్రి ఒక ప్రకటన చేస్తూ యిలా చెప్పారు: "టిబెట్ లోని చైనా సేనాబలం బాగా పెరగటమేగాక వాటిలో చాలా దళాలు మన సరిహద్దులు ఎమీపంలో వున్న కీలక స్థానాలలో కేంద్రీకరించబడినాయి. మన సరిహద్దులకు దగ్గరగా చైనావారు యుద్ధానికి సంబంధించిన సరుకు సామగ్రిని, క్రమంగా పెంచుతున్నారు. నిర్వహణకు కావలసిన సప్లయిలను అధికం చేస్తున్నారు. భారకాసులు, స్టోరేజిగిడ్డంగులు రోడ్లు, విమానాశ్రయాలు మొదలైనవాటిని నిర్మిస్తున్నారు. ప్రధాన మంత్రి చెప్పినట్లు ఈ పనులు చేయటంలో చైనా ఉద్దేశాన్ని తెలుసుకోటం కష్టం. ఈవిధంగా సైనికులను కేంద్రీకరించటం వస్తు సామగ్రులను నిల్వచేయటం బట్టి చూస్తే ఇదంతా భారతదేశంపై మరోసారి దురాక్రమణ జరపటానికై కావచ్చునని కోవాలి అన్నారు.

చైనా అక్రమంగా మరోసారి దండయాత్ర జరిపినట్లయితే, భారతదేశానికి అన్నివిధాలా సహాయం చేయటానికి అమెరికా సిద్ధపడుతుందని క్రిందటి నెలారంభంలో విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు కెన్నెడీ ఉద్ఘాటించినపుడు ఈ విషయాలను గురించే సూచించారు.

సరిహద్దు పొడుగునా చైనా చాలా పొరు సంపాదును అతిక్రమించారు. రెచ్చగొట్టే పనులూ మొదలైనవి చేపడం, వీటిబట్టి చూస్తే ప్రధానమంత్రి, రక్షణ మంత్రి చెలిబుచ్చిన భయసందేహాలూ, అమెరికా అధ్యక్షుడు బాటిని బలపరచ

(మిగతా 4వ పేజీలో)

ఎన్. రామన్

ఇండియా ప్రజాస్వామ్యానికి చైనా, రష్యాలు రెండూ ప్రమాదమే

కలకత్తా సభలో శ్రీ పాటిల్ హెచ్చరిక

కలకత్తా, సెప్టెంబరు 26 (యు.ఎన్.ఐ)

భారత ప్రజాస్వామిక వ్యవస్థ ఈ వాడు రెండు విధాలుగా కమ్యూనిస్టుల సవాలును ఎదుర్కొనవలసి వస్తున్నదని, ఒకటి చైనా కమ్యూనిస్టుల సవాలైతే మరొకటి రష్యా కమ్యూనిస్టుల సవాలని శ్రీ యస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ అన్నారు.

చైనా పనులు హింసాయుతం కాగా రష్యా సవాలు సైద్ధాంతికమైనదని, మన దేశం ఈ ద్వివిధమైన ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వున్నదని శ్రీ పాటిల్ హెచ్చరించారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ సంస్థ కలకత్తా శాఖ సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ శ్రీపాటిల్ పై విధంగా అన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ చారిత్రక పరిణామాన్ని గురించి వివరిస్తూ మనదేశం సాధించదలచింది ప్రజాస్వామిక సోషలిజమని, వ్యక్తి స్వేచ్ఛను హరించే మితవాద సోషలిజమో, అతివాద సోషలిజమో కాదని శ్రీ పాటిల్ అన్నారు.

భారత జాతీయ కాంగ్రెస్ పుట్టిన నాటినుండి అనేక ప్రజాస్వామిక సంస్థలను నిర్మాణం చేసింది, దేశాన్ని ప్రజాస్వామిక పద్ధతిన నడిపించడానికే అలా చేసిందని ఆయన అన్నారు.

కొచ్చిన్ ప్రాంతంలో చమురు శుద్ధి కర్మాగారానికి స్థలం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

కొచ్చిన్ లో నెలకొల్పబడనున్న చమురు శుద్ధి కర్మాగారం డైరెక్టర్ల మండలి ప్రథమ సమావేశం కొచ్చిన్ లో ఈ నెల 27, 28వ తేదీలలో జరుగుతుంది. ఈ సమావేశం సందర్భంగా పర్యాటయ్యే ప్రారంభోత్సవంలో కేంద్ర ప్రభుత్వ గమలు. ఇంధనశాఖ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ ప్రసంగిస్తారు. తదనంతరం ఆయన ఈ కర్మాగారం నెలకొల్పనున్న స్థలం సందర్శిస్తారు.

పబ్లిక్ రంగంలో నెలకొల్పబడే చమురు శుద్ధి కర్మాగారాలలో ఇదొకటి. ఈ కర్మాగారం అమెరికాలోని ఫిలిప్స్ పెట్రోలియం కంపెనీ సహకారంతో నెలకొల్పబడుతున్నది. ఇందులో మొదట్లో దిగుమతి అయిన పెట్రోలియం శుద్ధి చెయ్యడం జరుగుతుంది. ఈ ఫ్యాక్టరీలో ప్రారంభంలో సుమారు 2.5 మిలియన్ల టన్నుల పెట్రోలియం శుద్ధి చేస్తారు.

ఈ ఫ్యాక్టరీ డైరెక్టర్ల ప్రథమ సమావేశంలో ఇతర విషయాలతో పాటు ఈ కర్మాగారం నమూనా, ఈ కర్మాగారం నెలకొల్పడానికి స్థల నిర్ణయం వంటి అంశాలు కూడా పరిశీలనకు వస్తాయి.

జాతీయ క్రమశిక్షణ పథకం

గుజరాత్‌లో కొత్త శిక్షణ కేంద్రం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

ఉద్యోగంలోవున్న వ్యాయామ విద్యా అధ్యాపకులకు జాతీయ క్రమశిక్షణ పథకం క్రింద మూడు నెలలపాటు పునశ్చరణ తరగతులు నిర్వహించడానికి గుజరాత్ లో అహమదాబాద్ కు సమీపంలోని చోకిలో ఒక కొత్త శిక్షణ కేంద్రం త్వరలో నెలకొల్పనున్నారు. తొమ్మిదినుంచి పదహారు సంవత్సరాలలోపు వయస్సుగల విద్యార్థులందరికీ జాతీయ క్రమశిక్షణ, వ్యాయామ విద్యలకు సంబంధించిన సమగ్ర పథకాన్ని అమలు జరపడానికి, వ్యాయామవిద్యా అధ్యాపకుల సేవలను వినియోగించుకోడానికి ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించడం జరిగింది.

దక్షిణ ప్రాంతంలో యిట్టి శిక్షణ కేంద్రాల స్థాపనకుగల అవకాశాలను పరిశీలించడానికి జాతీయ క్రమశిక్షణ పథకం అమలుజరిపే శాఖ డైరెక్టరు జనరల్, బ్రిగేడియర్ జనరల్ వి. యస్. సదానియా వచ్చే వారం మొదట్లో హైదరాబాదు బెంగుళూరు నగరాలను సందర్శించనున్నారు.

వాషింగ్టన్, సెప్టెంబరు 23 (రాయిటర్)

అమెరికాలోని కర్మాగారాలను సందర్శిస్తూ ఐదు వారాల పాటు పర్యటన జరపే నిమిత్తం భారత దేశంలో వివిధ పారిశ్రామిక సంస్థలలో ఉన్న కార్మికులైన ఏడుగురు సభ్యుల ప్రతినిధి వర్గం నిన్న ఇక్కడికి వచ్చారు.

టెల్కో షేర్ల కేసు విచారణ వాయిదా

హైదరాబాదు, సెప్టెంబర్ 26 (ఎ.ఎన్.ఎస్)

నిజామ్ ఆర్థిక సలహాదారు సి. వి. రావూర్ వాలా, ఆర్థికశాఖ మాజీ కార్యదర్శి సి. దామోదరరెడ్డి చేసిన ఆరోపణలకు వ్యతిరేకంగా దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయం ప్రకటించేవరకూ టెల్కో షేర్ల వాటాలకు సంబంధించిన కేసువిచారణను వచ్చే నెలకు నగర ఆరవ మెజిస్ట్రేటు శ్రీ బి.నారాయణరెడ్డి వాయిదా వేశారు.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీయుతులు బి. రామచంద్రరావు, హనుమంతరావు డిఫెన్స్‌తరపున శ్రీయుతులు ఎస్. ఆర్. వకీల్, జి. యస్ పురుషోత్తం, అవ్వారుల్లా పాషా హాజరైనారు.

తృతీయ ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి అవసరాలు

తొలి సర్వేలో వెల్లడైన అంశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

తృతీయ ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి అవసరాలు సాలుకు 20.1 శాతం చొప్పున హెచ్చుతున్నాయని దేశంలో జరిగిన తొలి సాలుసరి విద్యుచ్ఛక్తి సర్వే వల్ల తేలుతోంది. దేశంలో విద్యుచ్ఛక్తి అవసరాలు ప్రథమ ప్రణాళికా కాలంలో సాలుకు 9.6 శాతం చొప్పున, ద్వితీయ ప్రణాళిక కాలంలో సాలుకు 14.9 శాతం చొప్పున హెచ్చాయి.

దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తులో సుమారు 60 నుంచి 70 వంతుల వరకూ పరిశ్రమలే వినియోగించుకుంటున్నాయని యీ సర్వే ఫలితంగా వెల్లడయింది. వచ్చే రెండు, మూడు పంచవర్ష ప్రణాళిక కాలాలలో కూడా పరిశ్రమలలో విద్యుత్తు వాడకం యిదే నిష్పత్తిలో పుంటుందని అంచనా.

1965-66 వాటికి దేశంలో విద్యుదుత్పాదన శక్తి 10,953 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా.

విద్యుచ్ఛక్తి సర్వే సంఘం 1962 డిసెంబరులో నెలకొల్పబడింది. 1963 జూలైలో యీ సంఘం సర్వే పూర్తి చేసింది.

కరీంనగర్ జిల్లాలో అనావృష్టివల్ల పంటలకు నష్టం

శ్రీ రామగోపాలరెడ్డి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 25

ఇటీవల కరీంనగర్ జిల్లాలో పర్యటించిన శ్రీ ఎం. రాంగోపాల్ రెడ్డి ఎం.ఎల్.ఎ యిలా ప్రకటిస్తున్నారు.

ఈనెల 18వ తేదీనుంచి 22వ తేదీ వరకు కరీంనగర్ జిల్లాలోని-జగిత్యాల్, కరీంనగర్, సుల్తానాబాద్ తాలూకాలు పర్యటించారు. పర్యంతరిగా కురవనందువల్ల యిక్కడి పంటలకు చాలా నష్టం కలిగింది. అనేక వ్యాధులకు గురియై వరివంట నష్టపడింది. వ్యవసాయ శాఖోద్యోగులు క్రిమిసంహారక ఔషధముల ద్వారా పైరులను కాపాడాలని ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం కనబడలేదు. ధాన్యపు వ్యవసాయ ఖర్చుక్రింద యకరానికి రు. 150లు వెచ్చించిన రైతులకు వచ్చే ధాన్యపురాబడియకరానికు 2తేకి క్వింటాల్స్ వుంది. ప్రస్తుత ధరలమట్టిదీని ఖరీదు రు. 60లు ఈ పరిస్థితిలో యకరమునకు మూడుక్వింటాల్స్ కంటె అధికంగా కట్టుబడి రానిరైతులకు ప్రభుత్వం ఉపశమనం కలిగించాలి, అలా చేయనియెడల రైతులు ధరణాపంపట్ల రెండవ ధాన్యపు పైరును ప్రారంభించలేరు. కరీంనగర్ జిల్లాలో 1963 డిసెంబర్ నెలమంచి రెండవ పైరు క్రింద రమారమి 50 లేక 60వేల యకరాలు పాగుబడి అవుతుంది.

మంచికట్టుబడిలభించడానికియకరానికి రెండుబస్తాలు మూవర్ ఫాస్ఫేటు ఒకబస్తా అమోనియం సల్ఫేటు వినియోగించాలి ప్రస్తుత ధరను అనుసరించి వీటి క్రింద దాదాపు రు 75లు వంతున వెచ్చించవలసి వుంటుంది. పెద్ద ఎత్తు వ్యవసాయదారులకు చిన్న రైతులకు స్వల్పకాలిక పరపతి పైన రాయితీ ఎరువులు సరఫరా చేస్తే వారు సంతోషంగా వినియోగించ కలుగుతారు.

సింగపూర్‌లో విద్యార్థులకు పోలీసులకుమధ్య ఘర్షణ

సింగపూర్, సెప్టెంబర్ 26

నేడు సింగపూర్ లోని వాకీయాంగ్ చైనీస్ యూనివర్శిటీపై పోలీసులు దాడి చేశారు. పోలీసులకు విద్యార్థులకు మధ్య జరిగిన ఘర్షణలో 20 మంది విద్యార్థులు గాయపడ్డారు.

9 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

చైనాకు పాకిస్తాన్ వంతపాట

ఇటలీ పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

క్షణక్షణం మారుతున్న పాకిస్తాన్ రాజకీయ దళధాన్ని విమర్శిస్తూ ఇటలీ నుంచి వెలువడే క్రిస్టియన్ డెమొక్రాటిక్ పత్రిక నిన్న పాకిస్తాన్ తన సరిహద్దులను రక్షించవలసిందిగా "మిత్రదేశమైన చైనా"ను అభ్యర్థించడం కేవలం ప్రపంచాన్ని మభ్యపెట్టి మోసగించడానికి వేసిన ఎత్తు అని వ్రాసింది.

పాకిస్తాను భారతదేశంపై ప్రదర్శిస్తున్న ద్వేషాన్ని గురించి వస్తావిస్తూ ఈ పత్రిక పాకిస్తాన్ ఈ ద్వేషం ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడినప్పటినుంచికూడ ఉంటూవచ్చిందనీ, తత్కారణంగానే పాకిస్తాన్ కాశ్మీర్ సమస్య ఇంతకాలం పరిష్కారం కానియడంలా అడ్డు తగులుతూ వచ్చిందనీ, పాకిస్తాన్ ఇన్ని సంవత్సరాలుగా పశ్చిమ రాజ్యాలతో కలిసి కమ్యూనిస్టు వ్యతిరేక సైనికకూటమిలో ఉంటూవచ్చి ఇప్పుడుహఠాత్తుగా దాదాపు బహిరంగంగా చైనా పక్షంలో చేరిందనీ పశ్చిమ రాజ్యాల వారు ఇది ప్రమాదకరమైన చర్యగా భావిస్తున్నారనీ కూడా విమర్శించింది.

భారతదేశానికి అమెరికా ఆయుధసహాయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ పత్రిక ఇలా వ్రాసింది. "ఈ సమస్యకు సంబంధించిన ప్రధాన విషయం ఇది. పాకిస్తాన్ కల్పించిన భయాందోళనలను ఎంతమాత్రం లక్ష్యంచయ్యకుండా అమెరికా భారతదేశానికి ఆయుధసహాయం చెయ్యాలా అక్కర్లేదా? ఇండియా తనకు అందిన ఆయుధాలను వినియోగించి కాశ్మీర్ సమస్యను బలప్రయోగంతో పరిష్కరించడానికి పూనుకొంటుందని పాకిస్తాన్ చేస్తున్న వాదన కేవలం అర్థరహితమైందని ఆసియాదేశాల రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కనుక పాకిస్తాన్ ఇటీవల కొంతకాలంగా ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నదో అర్థంకలేనట్లేవచ్చును పాకిస్తాన్ తన సరిహద్దులను రక్షించవలసిందిగా చైనా అభ్యర్థించడం ప్రపంచాన్ని కేవలం మభ్యపెట్టి మోసగించడానికి వేసినఎత్తు".

భారతదేశంలో మశూచి వ్యాధివల్ల మరణాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

భారతదేశంలో మశూచివల్ల 1952లో 35,757 మంది, 1958లో 32,174 మంది మరణించారు.

టీకాలు వేయించుకొని వారి విషయంలోనే మశూచి అంటుజాడ్యం క్రింద వ్యాపించడం జరిగింది.

మశూచివల్ల మరణించిన వారిలో టీకాలు వేయని పిల్లలు ఏడాదినుంచి పదిసంవత్సరాలలోపు వయస్సుగల వారే హెచ్చుమంది వున్నారు.

పిల్లలకు మూడోనెల వచ్చేలోపుగానే టీకాలు వేయించాలి.

టీకాలు వేయించడం బహు తేలిక, మంచి రక్షణ యిస్తాయి.

ఒకసారి టీకాలు వేయించుకుంటే కొంతకాలంవరకే అమందు ప్రభావం ఉంటుంది. అందుకని ప్రతి మూడు లేక ఐదు సంవత్సరాల కొకసారి టీకాలు వేయించుకుంటూ వుండాలి.

మీ ఇంట్లోగాని, పాఠశాలలోగాని, టీకాలు వేసేవారు వచ్చినప్పుడు మీరు టీకాలు ఉచితంగా వేయించుకోవచ్చు. మాతా శిశు సంరక్షణ కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోకూడ టీకాలు వేయించుకోవచ్చు.

నూతన పరిణామాలపై డీన్‌రస్క్‌తో విజయలక్ష్మి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

ఇండియా అమెరికా సంబంధాలు, భారతదేశ పరిస్థితులు, పొరుగు దేశాలతో భారతదేశం సంబంధాలు, మొదలైన ముఖ్య సమస్యలపై శ్రీమతి విజయలక్ష్మి పండిత్ నిన్న అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్‌తో చర్చలు జరిపారు.

భారతదేశంలో ఇటీవలి పరిణామాలను, కేంద్ర మంత్రివర్గంలో జరిగిన మార్పులను, ముఖ్యంగా వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

భారతదేశంలో జరిగిన ఈ నూతన పరిణామాలను గురించి వాషింగ్‌టన్‌లో విలేకరులు వివరంగా అడిగారు.

"అమెరికా మిత్రులకు నెహ్రూ మంత్రిమండలి గురించి స్పష్టత చెప్పా"రని కొందరు వ్యాఖ్యానించగా "దేశంలో ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడానికి నెహ్రూ ఈ మార్పులు చేశా"డని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

సరిహద్దు సమస్యను గురించి, ఇండియాకు చైనా సహకారాన్ని గురించి శ్రీమతి విజయలక్ష్మి డీన్‌రస్క్ చర్చించారు.

శ్రీరఘురామయ్యతో యస్. యమ్. జోషి చర్చలు

రక్షణ పరిశ్రమలలో కార్మికశిక్షణా నియమావళిలో మార్పుల సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (పి.టి.ఐ)

ఆలిండియా డిఫెన్స్ employీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషీ నేడు రక్షణసామగ్రుల ఉత్పత్తి శాఖమంత్రి శ్రీ కె. రఘురామయ్యను కలుసుకొని ఆ పరిశ్రమలలో క్రమశిక్షణా నియమావళిని పాటించేవిషయం చర్చించినట్లు తెలుస్తున్నది.

సైనిటాలీలో జరిగిన త్రైపక్ష సమావేశం ఆమోదించిన క్రమశిక్షణానియమావళిని రక్షణశాఖ ఆమోదించలేదు. రక్షణశాఖ స్వయంగా మరో నియమావళి రూపొందించి రక్షణ పరిశ్రమలలోని సిబ్బంది దానిని అంగీకరించాలని కోరింది. సిబ్బంది ఈ రెండవ నియమావళిని సమ్మతించలేదు. "ఒకపరిశ్రమలో ఒకే యూనియన్" మాత్రమే రక్షణశాఖ రూపొందించిన నియమావళిలో పొందుపరచితీరాలని సిబ్బందిసంఘం పట్టువదలక చూస్తున్నది.

కేంద్రప్రభుత్వాలో ఏ యూనియన్ గురించినప్పటికీ కొన్ని రక్షణ పరిశ్రమలలో మాత్రం ఐ.యన్.టి.యు.సి. అనుబంధ శాఖలు ఏర్పడిన యూనియన్లను ప్రభుత్వాధికారులు గుర్తించారు.

ఇకమీదటనైనా ఒకే పరిశ్రమలో ఒకటికంటే ఎక్కువ సంఘాలను గుర్తించబోమని హామీ ఇవ్వగలరా అని శ్రీ యస్.యమ్. జోషీ మంత్రిని అడిగారని తెలుస్తున్నది. శ్రీ జోషి వెంట పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్.యమ్. బెనర్జీ, శ్రీ కె.గమ్. మాత్యూలుకూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

లావోస్‌లో తిరిగి సాయుధ సంఘర్షణలు

వియన్‌టైన్ సెప్టెంబర్ 26

జార్స్ మైదానంలో, గత రెండు రోజులనుండి, మూడు వర్గాలవారి మధ్యా సాయుధ సంఘర్షణలు జరుగుతున్నట్లు యిక్కడికి అందిన వార్తలని బట్టి తెలుస్తోంది.

పాథెట్ లావో, బలాలకు, మితవాది ప్రభుత్వ బలాలకు మధ్య జరిగిన సంఘర్షణలలో, మితవాది బలాలకు సంబంధించిన పడుగురు సైనికులు మరణించారని, 77మంది గాయాలు తగిలాయని పాథెట్ లావోస్ రేడియో ప్రసారం చేసింది. ఇది యిలా వుండగా, పాథెట్ లావో సైనికులు రెండుసార్లు చేసిన దాడిని తిప్పికొట్టామని, తటస్థ ప్రభుత్వ బలాల వారంటున్నారు.

జార్స్ మైదానాన్ని స్వాధీనం చేసుకోవడానికి గత ఐదునెలల నుండి తటస్థ ప్రభుత్వబలాలు, పాథెట్ లావో ప్రభుత్వ బలాలు సైనిక విన్యాసాలు జరుపుతున్నారు. ఆ చుట్టుపట్ల వున్న కొన్ని కొండ ప్రాంతాలు, మితవాద ప్రభుత్వ బలాల అధీనంలో వున్నాయి.

దక్షిణ వియత్నామ్ పరిస్థితి

పరిశీలించడానికి అమెరికా సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం నిర్ణయం

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 26

విదేశ సహాయ కార్యక్రమాన్ని పరిశీలించడానికి ముందు దక్షిణ వియత్నామ్ పద్ధతిపై పరిశీలన జరపవలసిన అవసరం అమెరికా సెనేట్ విదేశవ్యవహారాల సంఘం నిర్ణయించింది.

ఆకాశవాణి

పబ్లిక్ టెలిఫోన్ సౌకర్యం కల్పించాలి

అయ్యా!

నిడుదవోలు-పామ్మారు పట్టణములు, దినదినమూ వర్ధమానమౌతున్న పట్టణములు. మొత్తం జనాభా 30వేలకు పైబడి ఉంటుంది. అతిత్వరలో ఈ రెండుపట్టణములు కలసి మునిసిపాలిటీగా రూపొందనున్నవికూడ ప్రజలకు అత్యవసరమైన శాఖలు ఎలక్ట్రిసిటి, పోలీసు, రైల్వేలు. సమాంతోళనలను మన్నించి ఇటీవల రైల్వే స్టేషనుకు "పబ్లిక్ టెలిఫోన్" యేర్పాటు చేసినారు. పోగా పోలీసు స్టేషనుకు. ఎలక్ట్రికల్ లైనుయిచ్చినారు కాళ్యాలయమునకు పబ్లిక్ టెలిఫోను లేని కారణంగా, వినియోగదారులు రైసిమిట్టులు. తదితర వ్యాపారస్థులు చాలా యిబ్బందులకు గురికావలసి వస్తున్నది. అత్యవసర సమయాలలో పోలీసు సహాయాన్ని కోరవలసినంటే ప్రజలు మైలు, 2మైళ్ళ వరకు నడిచివెళ్ళవలసి వస్తున్నది.

కాబట్టి ప్రభుత్వం ప్రజలకు అత్యావశ్యకమైన కరెంటు ఆఫీసుకు-పోలీసు స్టేషనుకు త్వరలో పబ్లిక్ టెలి

మశూచి నిర్మూలన కార్యక్రమానికి ప్రజా సహకార ఆవశ్యకత

గవర్నర్ ప్రభృతుల ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26

మశూచి వ్యాధిని నిర్మూలించడంలో ప్రజలు పూర్తి సహకారానికి తోడ్పడాలని రాష్ట్ర గవర్నరు అగతి ఇ. ఎస్. యం శ్రీనివాస్ కోరిక్కడ విజ్ఞప్తి చేశారు.

మశూచి నిర్మూలనా కార్యక్రమానికి ప్రారంభోత్సవ చేస్తూ గవర్నరు పై విధంగా విజ్ఞప్తి చేశారు. వారికు ఆరోగ్య విద్యా మంత్రి శ్రీ వి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

ప్రాదేశిక ఆరోగ్యశాఖ డైరెక్టరు డాక్టర్ గుంటూరు అహమద్ మాట్లాడుతూ గత మాసాంతంవరకు 75 లక్షల మందికి టీకాలు వేయడం పూర్తయిందనీ, 1965 మార్చి మాసాంతంవరకు రాష్ట్రంలోని మొత్తం జనాభాకు టీకాలు వేయడం

కారవాన్ మాస్టర్ పీవర్సు ఆసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెంబరు 25

గత అదివారము రోజున 3 గంటలకు కారవాన్ మాస్టర్ పీవర్స్ అసోసియేషన్ మహాసభ జరిగినది. ఈ సభ సభకు ఆంధ్రప్రదేశ్ మాస్టర్ పీవర్సు అసోసియేషన్ యొక్క ఉపాధ్యక్షులు శ్రీ ఇ. యస్. రాజారాం ప్రారంభించారు.

శ్రీ రాజారాం ప్రారంభ ఉపన్యాసములో చేతన పరిశ్రమను తెలంగాణ ప్రాంతంలో చాల వెనుకబడియున్నదని పేర్కొంటూ కూడ పటిష్టంగా వున్నందుకే మాస్టర్ పీవర్సు యేర్పడినదని తెలియజేశారు. కారవాన్ మాస్టర్ పీవర్సు కొత్తగా ఏర్పడి చేతన అయినప్పటికి మాస్టర్ పీవర్సు చేతన పరిశ్రమలో ప్రతిరోజు కొక డిజైన్సు ప్రజల అభిరుచికి అనుకూలముగా మార్కెటులో ప్రవేశ పెట్టుచు పరిశ్రమను అభివృద్ధి చేయుచున్నారు ముఖ్యముగా చేతన సహకార సంఘము కంటే మాస్టర్ పీవర్స్ వద్ద చేతన గుడ్డ యొక్కువగా ఉత్పత్తి అగుచున్నదని అట్టిగుడ్డ ఎక్కువ గిరాకి వున్నదని అన్నారు. కావున ప్రభుత్వము వారు చేతన గుడ్డను అరిదు చేయునప్పుడు మరియు విదేశాలకు గుమతి చేయునప్పుడు సహకార సంఘాలకు యిచ్చి ప్రాముఖ్యతను మాస్టర్ పీవర్సుకు కూడ యివ్వవలసినదని అన్నారు.

తర్వాత మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ వి. రాజలింగయ్య మాటాడుచు మాస్టర్ పీవర్సు సంఘాలు పెట్టుకోవలము వారి క్షేమా లేమా తమ అలోచించక వారివద్ద పనిచేయు పారిశ్రామికుల క్షేమాలు ఆలోచించవలసినదని అన్నారు. ఈ పరిశ్రమలో పని చేయుచున్నవారు చాల పేదవర్గమునకు చెందినవారని వారి ఆర్థిక పరిస్థితి విద్య అభివృద్ధిచేసే ఉద్దేశ్యముతో మాస్టర్ పీవర్సులపై ఆధారపడి యున్నదని అన్నారు.

తర్వాత సభ్యులు శ్రీ గురవు వెంకటదాసు మాట్లాడుచు శ్రీ రాజారాం చెప్పినట్టు తెలంగాణా ప్రాంతములో చేతన పరిశ్రమ చాల వెనుకబడియున్నదని అన్నారు యింకా రాష్ట్రములలో పవర్ లూంములపై గుడ్డను తయారు చేయుచున్నారు. మన రాష్ట్రములో పవర్ లూంములకు ప్రభుత్వము అనుమతి యివ్వలేదని అన్నారు దానివలన కూడా రాష్ట్రములతో పోటీచేయలేకపోతున్నామని తెలియజేసి. యిదే విధముగా వున్నాము అే మనరాష్ట్రములో చేతన పరిశ్రమ పూర్తిగా దెబ్బతినవచ్చునని అన్నారు. పవర్ లూములకు అనుమతి యిచినట్లయితే మన రాష్ట్రములో మాస్టర్ పీవర్సు చేతన పరిశ్రమలో భాగస్వాములవుతారని అన్నారు.

తర్వాత సంఘ కార్యదర్శి శ్రీ పెన్న అంజయ్య నివేదిక చదువుచు గత సంవత్సరములో చైతన్యముతో మన చేతన పరిశ్రమ అభివృద్ధిగా చాల దెబ్బతిన్నదని అన్నారు అందులోపాటు సంఘము సభ్యులకూడ రుణము కింద 1016 రూపాయలు యిచ్చినందుకు గర్వించుచున్నామని అన్నారు.

ఎలక్షనుడు సహకార సంఘ ప్రభుత్వము వారికు అడగాయుండవలదని అన్నారు.

తర్వాత ఈ దిగువ ప్రకారము కొత్త కార్యవర్గమును ఏకగ్రీవముగా యెన్నుకొని అభినందిం-

అధ్యక్షులుగా శ్రీ గురవు వెంకటాము ఉపాధ్యక్షులుగా శ్రీ పెన్న అంజయ్య కార్యదర్శిగా శ్రీ పెన్న యాదగిరి, సహాయ కార్యదర్శిగా శ్రీ గురవు పెన్నయ్య, కోశాధికారిగా శ్రీ జి. రాములు

కార్యవర్గ సభ్యులుగా శ్రీ యక్షులు శ్రీ రాజారాం, శ్రీ రాజు ఎస్. రామనాథం పెన్న రంగయ్య, ఎస్. రామచంద్రయ్య, పి. రాజారాయణ, పెన్న రామయ్య ఎస్. కృష్ణయ్య ఎన్నికైనారు.

రీజినల్ ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థుల సమ్మె

డిగ్రీకోర్సుల గడువు పొడిగించి నందుకు నిరసనగా

శ్రీనగర్, సెప్టెంబర్ 26 (పి టి ఐ) ఇంజినీరింగ్ డిగ్రీ కోర్సుల కాలపరిమితిని ఐదు సంవత్సరాలకు మరో ఆరుమాసాలకు పొడిగించినందుకు నిరసన తెలుపుతూ రీజినల్ ఇంజినీరింగ్ కాలేజికి చెందిన పెక్కు వందల మంది విద్యార్థులు ఇక్కడ నిరవధికంగా సమ్మెకు దిగినట్లు తెలిసింది. గత సోమవారంనాడు సమ్మె ప్రారంభమైనది.

ఇంజినీరింగ్ డిగ్రీ కోర్సులు పూర్తి చేయవలసిందని అభ్యర్థిస్తూ ఈ నెలారంభంలో రెండు మెమొరాండాలను కాలేజి అధికారులకు అందజేసినట్లు సమ్మె చేస్తున్న విద్యార్థుల ప్రతినిధి ఒకరు తెలియజేసారు. కాలేజిలో చేస్తున్నవన్ని విద్యార్థులందరికి రెగులర్ పద్ధతిపై నాణ్యతలు కల్పించడం పొర్వంకాని కారణాన ఈ కోర్సుల గడువు పొడిగించినట్లు సమ్మె చేస్తున్న విద్యార్థులు తెలుపుతున్నారు కొత్త అడ్మిషన్ల కొరకు ఎలిజిబిలిటీ పెంచుట పొడిగించడానికి కాలేజి అధికారులు నిర్ణయించారు. కాలేజి పాలక వర్గ అధ్యక్షులు కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహ్మద్ విద్యార్థులు నిన్న కలుసుకొని తమ అభిప్రాయాలను వివరించారు.

ఇ. ఎమ్. ఇ. స్కూలులో రక్షణమంత్రి చవాన్

ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పెల్కొల్పాలి

సాంఘిక సంక్షేమ సిబ్బందిలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

గాంధీజీ ఉద్బోధించిన నిర్మాణ కార్యక్రమ దృక్పథం ప్రాతిపదికగా దేశంలో సాంఘిక విప్లవాన్ని తీసుకుని రావడానికి సంఘ సేవకులు యత్నించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ప్రజలలో అశక్తి పెరిగి ఉన్న శక్తిని పునరుద్ధరించి, సమిష్టి కృషికి పాటుపడి ప్రోత్సహించాలని ఆయన ఉద్బోధించారు.

"అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో సాంఘిక సంక్షేమ" అన్న విషయంపై ఏర్పాటు చేసిన సదస్సు ఆరవ రోజు సమావేశంలో మాటాడుతూ సర్వోదయ నాయకుడు పై విధంగా ఉద్బోధించారు, దీర్ఘకాల జాతీయ వర్తంలో ఉన్న పరిణామాలు ప్రజలలో నమ్మకంగా ఉండేలా చేసి ఈనాడు కాలం బలహీనపడిందని ఆయన అన్నారు.

ఇండోనేషియాకు అమెరికా సహాయం తగబోదని హామీ

వాషింగ్టన్, సెప్టెంబర్ 26 (రాయిటర్)

ఇండోనేషియాకు అమెరికా సాయానికి ప్రస్తుతం జరుగుతున్న పరిశీలనవల్ల ఏవిధమైన లోటు కలుగబోదని వి దేశాంగ శాఖ నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించింది.

ఇండోనేషియాకు అమెరికా ఆర్థిక సహాయం 2 కోట్ల 20 లక్షల డాలర్లని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వివరించారు.

రాజారావు మృతికి గుంటూరులో పౌరసభ సంతాపం

గుంటూరు, సెప్టెంబర్ 25

పట్టణ యువజన సంఘం యాజమాన్యాన వ్యక్తిగా రాజారావు స్మారక సభ మ్యూనిసిపల్ హాలులో జరిగింది శ్రీ వాణు ఏకాధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిన సదస్సు అలరారు సమావేశంలో మాటాడుతూ సర్వోదయ నాయకుడు పై విధంగా ఉద్బోధించారు, దీర్ఘకాల జాతీయ వర్తంలో ఉన్న పరిణామాలు ప్రజలలో నమ్మకంగా ఉండేలా చేసి ఈనాడు కాలం బలహీనపడిందని ఆయన అన్నారు.

అమెరికా పొంస్కృతిక కేంద్ర పౌర సంబంధ శాఖాధికారి శ్రీ వి యస్. పావలాసి మాట్లాడుతూ వ్యాధి నిర్మూలనా కార్యక్రమాన్ని ఉద్యమంగా పాగించాలన్నారు.

హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ భోజిరెడ్డి ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలలో అధిక ప్రభావవంతంగా అమలుపరచాలన్నారు

భారత సేవక సమాజం అధ్యక్షులు శ్రీ యం నరసింగరావు మాట్లాడుతూ ఈ పథకం విజయవంతం కావాలంటే యిందు కేవలం ప్రజలే బాధ్యులవుతారన్నారు.

తరువాత సభారోగ్యం పై సినిమా చిత్రాలు ప్రదర్శించారు.

రక్షణ బలాలలో, వైద్యులు సాంకేతిక నిష్ణులకొరత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

సాంకేతిక నిపుణులు వైద్యులని, పౌరోద్యోగులకి సమీకరి చట్టంలో, ప్రోత్సాహకరంగా వున్నప్పటికి, మన సైన్యాలలోనూ సాంకేతికనిపుణులు అధికారులు, కావాలని, రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ అన్నారు.

అఖిల భారత వైద్య శాస్త్ర సంస్థ, పదవవార్షిక దినోత్సవంలో మాటాడుతూ శ్రీ చవాన్ "సైనిక శాఖలలో సాంకేతిక నిపుణుల అవసరం యిదివరకటికన్న యిప్పుడు ఎక్కువగా వున్నదన్నారు. దశాబ్దానుండి, అనేక మంది వైద్యులని సైనిక శాఖలలోకి సమీకరించటం జరిగిందని, ఆయన అన్నారు.

సైన్యాలలో, వైద్య శాఖను బలపరచటానికి వైద్య వృత్తి సేవల కృషిని ఆయన ప్రశంసించారు,

దేశాన్ని సాంకేతికంగాను, పారిశ్రామికంగాను బలపరచటానికి యిలాంటి సంస్థలని నెలకొల్పవలసిన ఆవశ్యకతను, ఆయన వివరించారు.

అమెరికాలో పన్ను తగ్గింపు బిలుకు కాంగ్రెస్ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 26

అమెరికాలో విధించిన పన్నులో 1.100 కోట్ల డాలరు తగ్గించడానికి ఉద్దేశించిన ప్రెసిడెంట్ కెన్నెడీ పేర పెట్టిన బిలును ఆమోదిస్తూ కాంగ్రెస్ కీడు ఓటు చేసింది

అమెరికన్లందరికి ఉపకరించే ఈ పన్ను తగ్గింపు అమెరికా చరిత్రలో ఇంకెవరికి తగ్గించిన మొత్తాలలో మిక్కిలి పెద్దది ఈ బిల్లు ఇప్పుడు సెనేటుకు వెడుతుంది. ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రవేశపెట్టిన "పౌర హక్కుల" బిలుపై చర్చ పూర్తయ్యేవరకు సెనేట్ ఈ బిల్లుపై ఓటు చెయ్యదని భావిస్తున్నారు దీనికి అనేక వారాల వ్యవధి జరగవచ్చు.

రెండు సంవత్సరాల కాలంలో 1.100 కోట్ల డాలర్ల పన్నును తగ్గించడానికి ఈ బిలు ఉద్దేశించబడింది. "ప్రెసిడెంట్ కెన్నెడీ. పెరిగిన పరుత్పత్తి అను తగ్గింపు వలన" దంటూ సరళీకరణ చర్యలు తీసుకువచ్చిన సవరణను సభ నిరాకరించింది

వచ్చే నెల 2న ఒరిస్సా కొత్తమంత్రివర్గ ప్రమాణస్వీకారం

భువనేశ్వర్, సెప్టెంబర్ 26 (పి టి ఐ) ఒరిస్సా గవర్నర్ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పార్థి జాయకుడు శ్రీ బి కే మిశ్రాను ఆహ్వానించి కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరారు.

రాష్ట్రంలో కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి శ్రీ మిశ్రా అంగీకరించినట్లు రాజ భవన నుండి వెన్న పాలు త్రం ఒక ప్రకటన తెలుపబడింది. కొత్త మంత్రివర్గం వచ్చే నెల 2వ తేదీ మధ్యాహ్నం 2-30 లకు ప్రమాణస్వీకారం చేస్తుందని ప్రకటన తెలిపింది. కామరాజ్ పథకాన్ని పురస్కరించుకొని శ్రీ బి పట్నాయక్ మంత్రివర్గం ఈ నెల 28 న రాజీనామా ఇచ్చింది దీనిస్థానే శ్రీ మిశ్రా మంత్రివర్గం అధికారాన్ని స్వీకరిస్తుంది

బోధన్ తాలూకా భూమి తనఖా సహకార సంఘం సర్వసభ్య సమావేశం

నిజామాబాద్, సెప్టెంబర్ 25

ఈ నెల 22 న తేది మధ్యాహ్నం 1 గంటకు బోధన్ తాలూకా భూమి తనఖా సహకార సంఘ సర్వసభ్య సమావేశం బోధన్ పట్టణంలో నిజామ్ సినిమా హాలులో జరిగినది. ఈ సభకు సహకార సంఘ సభ్యులైన శ్రీ కె వి రెడి (ఎం. ఎల్. ఏ) అధ్యక్షత వహించారు.

సమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ కె వి రెడ్డి తాలూకా భూమి సహకార బ్యాంకు అభివృద్ధినిగురించి, ఈ సహకార సంఘము వలన రైతులకు జరుగుతున్న ప్రయోజనములో జరుగుతున్న నష్టపాయములను వివరించారు ఈ విధమైన సహకార సంఘములద్వారా రైతాంగము తక్కువ వడ్డీ రేటుకు పెట్టుబడులను సమకూర్చుకుని, తమ తమ భూములను, పంటలను అభివృద్ధి గావించి, తద్వారా దేశంలో ఆహార సమస్యను ఎదుర్కొనవలసిందిగా రైతులనుద్బోధించారు.

1961 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ, పై సంఘము నుండి మూడు వేల లక్ష రూపాయలు రైతాంగము పొందు సహాయముగా అప్పులు ఇవ్వడం జరిగినందున్ రైతులు అనవసరా ప్రమాణమాభివృద్ధిని గావించుకుంటూ వున్న సంఘ నిర్వహణ విషయంలో సభ్యులు తమ సంస్కృతిని వెల్లడించి ఈ విజయానికి కారణంగా శ్రీ కె. వి. రెడ్డిగారిని పలువురు సభ్యులు కొనియాడి వారికి తమ కృతజ్ఞతను తెలియ జేసారు. ఈ సందర్భంలో శ్రీ పాయిరెడ్డి మాధవ రావు-మాజీ ఎమ్. ఎల్. ఏ. కోటగిరి సర్పంచ్ రామచంద్రరావు; దత్తాత్రేయరావు మొదలైన ప్రముఖులు సంభాషించారు. శ్రీ కె వి రెడ్డి అధ్యక్షతన ఈ సంఘము రైతాంగమునకు చేస్తున్న సేవను వారు శ్లాఘించారు.

సహారాలో తిరిగి అణ్వస్త్రపరీక్ష జరిపితే ఫ్రెంచి ఆస్తుల స్వాధీనం

అల్జీరియా ప్రభుత్వాధినేత బెన్ బెల్లా హెచ్చరిక

స్టాక్ హోమ్ సెప్టెంబర్ 26 (రాయిటర్)

సహారా ఎడారిలో మరో ఫ్రెంచి అణ్వస్త్రపరీక్ష జరిగితే ఫ్రాన్సుకు సమ దేశంలో నిలిచివున్న ప్రత్యేక సౌకర్యాలు, ఆస్తులను తొలగిస్తామని అల్జీరియా అధ్యక్షుడు అహ్మద్ బెన్ బెల్లా ఒక ఇంటర్వ్యూలో తెలిపినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

సోవియట్ డెమోక్రటిక్ ఈవెనింగ్ న్యూస్ పేపర్ "ఆవన్ బాడెట్" విలేకరితో మాట్లాడుతూ ఫ్రాన్సు కొత్తగా జరిపే ఎలాంటి అణ్వస్త్రపరీక్ష వైఖరిని వ్యతిరేకిస్తామన్నారాయన.

ఈ కారణంగా ఫ్రాన్సుపై ఆంక్షలు పోటాటం ప్రారంభించడమని బెన్ బెల్లా స్పష్టం చేశారు.

బొంబాయిలో ఆక్ట్రాయ్ పన్ను గెజిట్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 26

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ వారికి ఆక్ట్రాయ్‌పన్ను విధించడానికి అధికారమిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఒక బిల్లును గెజిట్‌లో ప్రకటించింది బొంబాయిలో ఆక్ట్రాయ్ పన్ను విధించటం యిదే మొదటిసారి. బొంబాయి మునిసిపల్ వార్డులలోపలికి వచ్చే అట్టలు, మోటారు కార్లు పొగాకుతో తయారైన వస్తువులు, పరిమళ ద్రవ్యాలు, టాయిలెట్ వస్తువులు, కారులు, మందుగుండు సామగ్రి, ఇనుము, ఉక్కు మొదలైన యితర పై నిత్యావసర వస్తువులపై ప్రథమంగా యీ పన్ను విధిస్తారు.

ఎనిమిది సంవత్సరాలనుండి "టువన్ డ్యూటీ"లు చెల్లిస్తున్న సుమారు 40 వస్తువులు, బిల్లులో పేర్కొన్న విధంగా ఎక్కువగా విధించే యీ ఆక్ట్రాయ్ పన్నును చెల్లించాలి.

అరవై వస్తువులమీద తక్కువ ఆక్ట్రాయ్ పన్ను విధించటానికి ఉద్దేశించిన యీ బిల్లు కార్పొరేషన్ వారు కోరిన మాటోపయోగపడే పన్ను పెంచడానికి మాత్రం ప్రభుత్వానికి అధికార మిస్తుంది.

ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య స్మారకచిహ్న స్థాపనకు సన్నాహాలు

నిధి వసూలు చేయటానికి ప్రముఖులతో సంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, సెప్టెంబర్ 25

శ్రీమతి ఆంధ్ర విద్యాపీఠగోష్ఠి సర్వసభ్య సమావేశం యిక్కడ శ్రీ జి. సుబ్బారావు అధ్యక్షతన క్రింద నిన్న జరిగింది.

1912వ సంవత్సరంనాటి సహాయ నిరాకరణోద్యమంలో చీరాల-పేరాల ఉద్యమాల కాంగ్రెసు కమిటీ మాజీ కార్యదర్శులలో ఒకరు ఆంధ్ర విద్యాపీఠ గోష్ఠి సభ్యులు అనారోగ్యగత ఆంధ్ర స్వాతంత్ర్య దుగ్గిరాల గోపాలకృష్ణయ్యకు అర్థమైన స్మృతి ప్రతీకను వెలకట్టాలని సర్వసభ్య సమావేశంలో సమాలోచన చేశారు శ్రీ యుతులు అయ్యంకి వేంకటరమణయ్య, నీలంరాజు వేంకటశేషయ్య, వెంకయ్యనాయుడు సి హెచ్. రామారావు ఎ. సి సుబ్బయ్య పి. రాధాకృష్ణమూర్తి టి లక్ష్మీనారాయణ ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వెయ్యిరూపాయలు విరాళంగా పంపిన విషయం ఈ సమావేశంలో వారికి తెలియజేస్తూ తీర్మానించారు

శ్రీగోపాలకృష్ణయ్యకు సమాధిని నిర్మించడానికి పబ్లిక్ హాలు, రామాలయం, రామమందిర్ వద్ద స్కూలు, గ్రంథాలయం వేద సంస్కృతి శాస్త్రికి పరిషత్తు నెలకొల్పటానికి అవసరమైన నిధిని సేకరించే విధి తంతి మరో సలహా తర్వాతనుగురించి చర్చించారు. సర్వోదయ గోపాలకృష్ణయ్యకు స్మృతి నెలకొల్పటానికి ఒక అతిరథ సభ నిధి సేకరణ కమిటీ అత్యంగా వుండాలని శ్రీ వెంకటరామయ్య సూచించారు. ప్రజలనుంచి విరాళాలు రూపంలో సేకరించిన నిధిని అనుసరించి, ఆంధ్రప్రజలు తమ కొంత విరాళాన్ని యివ్వదలచినట్లు యిదివరకే సూచించింది గోష్ఠి సభ్యులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు గల ఒక పటిష్టమైన కమిటీని నియమించారు. కమిటీ సభ్యులు: శ్రీ యుతులు ఎస్. వి. రామమూర్తి గౌరవసభ్యులైన కె ప్రభాకరరెడ్డి, వి రామకృష్ణ, కాంగ్రెస్ అధ్యక్షులు డి సంజీవయ్య, ఎస్. జి. రంగా, రామచంద్రారెడ్డి, కె చంద్రమౌళి మాజీ మంత్రి, డాక్టర్ అక్కరాజు సుబ్బారావు డి. సర్వరాజు (అడ్వకేటు జనరల్) బి వి సుబ్రహ్మణ్యం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మంత్రి బి ఎస్ మూర్తి కె శ్రీనివాసరావు (హైకోర్టు మాజీజడ్జి). ఎస్ వి. ఎల్. నరసింహారావు, డాక్టర్ టి వి ఎస్ చలపతిరావు ఎం. ఎల్. ఏ దామోదరం రాజేశ్వర్ రావు పి. సూర్యనారాయణ, ఎం. సుదర్శనం (గుంటూరు), శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, డాక్టర్ అచ్చమాంబ, శ్రీమతి ఎ. విజేతానందదేవి ప్రైవేట పేర్కొనిన వారి అనుమతిని పొందినతరువాత కమిటీ కార్యవర్గం ఎన్నుకోవాలని నిర్ణయించారు.

శ్రీ జి వి సుబ్బారావును సమావేశ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

గోష్ఠి నూతన కార్యవర్గం

అధ్యక్షులు: శ్రీ జి వి సుబ్బారావు ఉపాధ్యక్షులు శ్రీ వి. రామయ్య, శేష్టి కార్యదర్శి శ్రీ అర్. దేవేంద్రబాబు, సహాయ కార్యదర్శులు: శ్రీ అయ్యకి వెంకట రమణయ్య, శ్రీ సి. హెచ్. రామారావు, కోశాధికారి: శ్రీ వి. ఉపేంద్రగుప్త

కార్యవర్గ సభ్యులు డాక్టర్ టి వి. ఎస్ చలపతిరావు, శ్రీ యుతులు జె. చంద్రమౌళి, వి. వాగేశ్వరరావు, పి కోటయ్య, జె. వెంకయ్య నాయుడు డాక్టర్. ఎం. సుబ్బారావు ఎస్ వి. శేషయ్య, టి లక్ష్మీ నారాయణ, లోడా వెంకటరత్నం.

నగరంలో ఇరానీ వర్తకుని ఆత్మహత్య

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (పి ఎస్. ఎస్)

ఆగా సహమూదీ మజిని అనే ఇరానీ వ్యాపారస్తుడు నిన్నహుస్సేన్ సాగర్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని శవాన్ని లభ్యపరుచుకుని పోలీసులు పంచనామా జరిపారు. ఇది ఆత్మహత్యేనని పంచనామాలో నిర్ధారించారు.

56 సంవత్సరాల వయస్సుగల మజిని కొంతకాలంగా చికిత్సకు పెట్టాడనీ, దానిలో లాభాలులేక అవుషధాలు పాయిత ఫలితంగా జీవితం పెట్టాడనీ, అప్పటికి కూడా అతని పరిస్థితి మెరుగుపడకపోవడనీ, అందువల్ల అతడు ఆత్మహత్యకు పూనుకున్నాడనీ తెలుస్తున్నది.

ఇది మీకు సంబంధించినదే

అత్యవసర జోక్యముల భీమా పథకములు

(సామగ్రి, కార్ఖానాలు)

1963 అక్టోబరు 1వ తేదీతో ప్రారంభమయ్యే 4వ త్రైమాసికమునకు ప్రీమియం రేట్లు

4వ త్రైమాసికమునకు భారత ప్రభుత్వము యీ దిగువ ప్రీమియం రేటును నిర్ణయించెను:

అత్యవసర జోక్యముల (కార్ఖానాలు) భీమా పథకము క్రింద భీమా

ప్రతి రు. 100 లకు లేదా భాగమునకు 10 న. పై.

అత్యవసర జోక్యముల (సామగ్రి) భీమా పథకము క్రింద భీమా

ప్రతి రు. 100 లకు లేదా భాగమునకు 6 న. పై.

4వ త్రైమాసికమునకు యీ పథకము క్రింద భీమా కొరకు కొత్తగా దరఖాస్తులు పెట్టుకోవలయును.

ఇది వరకు ఏదైనా దరఖాస్తు వున్నచో దానిని ఉదహరించుట మంచిది.

పై రేట్ల ప్రకారం లెక్క కట్టబడిన ప్రీమియములు ముందుగానే గాని లేదా భీమా ప్రారంభమయ్యే తేదీ నుండి 7 రోజులలోగా గాని బ్రెజరీలోను లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలోను లేదా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోను చెల్లించవలెను.

అసలు చలానాలు అందిన వెంటనే వాటితో సహా నిర్ణీత ఫారములలో దరఖాస్తులు సమీపంలోనున్న ఓరియంటల్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారి కార్యాలయములో అందచేయవలెను.

ది ఓరియంటల్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లి.

(ప్రభుత్వ ఏజెంట్లు)

విజయవాడ కౌన్సిల్ సమావేశం నుండి ముగ్గురు సభ్యుల వాకౌట్

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, సెప్టెంబర్ 26

పూనిక పురపాలక సంఘ భవనం సమీపంలోనున్న స్థలంలో కార్మికుల హైస్కూలుగాను, వర్కింగ్ వుమెన్ హాస్టలుగాను పురపాలక సంఘ సభ్యుడు శ్రీ కె. హనుమయ్య (కాంగ్రెసు) ఒక తీర్మానం ప్రతిపాదించారు. కౌన్సిల్ కాంగ్రెసుపార్టీ పై ప్రతిపాదనను కమిటీకి పంపాలని పరోక్ష తీర్మానం ప్రవేశపెట్టబడింది. పైస్థలం కార్మికులకి ఇవ్వడానికి ఉద్దేశించబడిందని కౌన్సిల్ పాలకులు అధికారులు ఈ సందర్భంలో ఒక రిమార్కు చేశారు. పై స్థలం నుంచి పోలీసు శాఖను తొలగించి ఆస్థలాన్ని పురపాలక సంఘానికి సాధ్యపరచిన అరుదాలు, అక్కడ కార్మిక హైస్కూలును కట్టవలసింది లేక పార్కును వేయవలసిందీ అలోచించవలసి వస్తే ప్రతిపక్షపక్షాన కొందిన సభ్యుడు శ్రీ పి. వి రామయ్య మాచి వారు కాంగ్రెసు అధికార తీర్మానాన్ని వ్యతిరేకించి ఈ విషయాన్ని కమిటీకి పంపాలని పట్టబట్టినప్పుడు కాంగ్రెసు సభ్యులు శ్రీ యుతులు కె హనుమయ్య, ఎస్. శివరామకృష్ణయ్య, పి ప్రకాశరావు కౌన్సిల్ మీటింగుహాల్ నుంచి వాకౌటు చేశారు. అప్పుడు అధికార తీర్మానాన్ని ఆమోదించారు ముఖ్యాలంపాడు పశువులశాలని నలందుంచి రెండు యకరాలు, సెయింట్ అని హోస్టలకు, స్కూలు నిర్మాణానికి ఆరోగ్యకేంద్రం స్థాపించటానికి కౌన్సిల్ సమావేశంలో ఆమోదిస్తూ, మునిసిపల్ పరిపాలనా డైరెక్టర్ ప్రతిపాదనను పురస్కరించి కొని పెన్ ప్రజల గృహముల నిర్మాణం నిమిత్తం ఒకలక్ష రూపాయలు రుణం మంజూరుచేశారు.

ఉపదకీలా ద్రవ్యతం టన్నెల్ రోడ్డు సభ్యత్వక్రింద మూడులక్షల రూపాయలు రుణం మంజూరుచేయాలని, లోగడ అభ్యర్థించిన మూడులక్షల రూపాయల రుణాన్ని గురించి పునరాలోచన చేయాలని అభ్యర్థిస్తూ పై సమావేశంలో మరొక తీర్మానంచేశారు.

గిరిశం ఏకపాత్రాభినయం ఎంట్రీల గడువుతేదీ పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 26

ఆంధ్ర విశ్వవిద్యాలయ సమితి కార్యదర్శి ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు:-

ఆంధ్రప్రదేశ్ గురజాడ శతజయంతి ఉత్సవాల కమిటి అధ్యక్షుల్లో, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రకటించిన గిరిశం ఏకపాత్రాభినయం పోటీలకు, ఎంట్రీలు పంపు తేది అక్టోబరు ఒకటవ తేదీవరకు పొడిగించబడింది. ఔత్సాహిక నటులందరూ పాల్గొనవచ్చు. ప్రవేశరుసుం ఒక రూపాయి ప్రథమబహుమతి రు 116/- రెండవ బహుమతి రు. 54/- మూడవ బహుమతి కూడా వున్నది.

వివరాలకు - ఆంధ్ర విశ్వవిద్యాలయ 208 బోయిగూడ, సికింద్రాబాద్, ఫోన్ నెం. 78477.

ఈ నెల 28 న శ్రీ సాయిబాబా మహాసమాధి దినం

హైదరాబాద్, సెప్టెంబర్ 26

ఈ నెల 28 వ తేది శనివారం పాగంటం 6 గంటలనుండి 9 గంటల వరకు సికింద్రాబాద్ మార్కెట్ వీధి, బోయిగూడ రోడ్డు ఎదురుగా వున్న జమ్మెడ హాలులో జరుగనున్న శ్రీ సాయిబాబా మహాసమాధి దినం సభలో పాల్గొని తిరప్రసాదాలు స్వీకరించవలసిందిగా శ్రీ సాయి భక్తమండలివారు విజ్ఞప్తి చేస్తున్నారు.

విజయవాడ కౌన్సిల్ సమావేశం:

ఎలక్ట్రిక్ స్తంభాలు తొలగించిన స్థలాలలో వీధి లాంతర్ల ఏర్పాటుకు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 26

నిన్న సాయంత్రం జరిగిన పురపాలక సంఘ సమావేశంలో, పైపోటువ కులు మంచి ప్రభుత్వం మంచి సమాలు కావాలన ఆస్థిపన్నులు రాబట్టటానికి బిల్ సూట్లు జారీ చేయాలనే విషయం ప్రస్తావనకు వచ్చినపుడు ఆ వేళపూరితమైన చర్చ జరిగింది కౌన్సిల్ ఆమోదాన్ని పొందవచ్చునని అభిప్రాయంతో కమిషనర్ అనుమతినిపొంది. స్థానిక సంఘం సూట్లు దాఖలు చేసింది కాలదోషం పడుతుందనే భీతితో, ఆస్థిపన్ను రాబట్టుకొనటానికి 88 మంది పైనరు 26 537లకు సూట్లు వేసినందుకు, డాక్టర్ అంధ్యాల దక్షిణామూర్తి (సమితి) వాయకుడు చైర్మన్ చర్యను విమర్శించారు. పురపాలక సంఘానికి జాకీలు ఉన్న పార్టీ లేనైపైన తనకు విరించిన పన్నుగురించి కౌన్సిల్‌కు అపీల్ చేసింది, అటువంటి అపీళ్ళు విషయం విచారణ జరుగవలసింది. తలుపాలని డాక్టర్ దక్షిణామూర్తి ప్రశ్నించారు. స్థానిక సివిల్ కోర్టులో, పురపాలక సంఘం ఎక్జిక్యూటివు సిబ్బంది త్వరపడి దావాలు వేసినందుకు, ప్రతిజ్ఞానికి చెందిన మరికొందరు సభ్యులు చైర్మన్‌ను నిందించారు.

అధికారుల చర్యను ధృవీకరిస్తూ శ్రీ బి అప్పలస్వామి (కాంగ్రెసు) ఒక తీర్మానం ప్రతిపాదించారు దావాల విషయంలో చెప్పించిన, సొమ్మును యావత్తూ కాగితపర్ ధరించాలని సూచిస్తూ డాక్టర్ దక్షిణామూర్తి ఒక సవరణను ప్రతిపాదించారు ఈ సవరణకు అనుకూలంగా 18 ఓట్లు, వ్యతిరేకంగా 16 ఓట్లు రావటంతో సవరణ వీగిపోయింది. కాంగ్రెసుపార్టీ తీర్మానం ఆమోదించారు.

సెప్టెంబర్ 30 వ తేదీనాడు జరిగే కౌన్సిల్ సమావేశంలో ఆపీళ్ళ కమిటీని నియమిస్తారని, చైర్మన్ శ్రీ ఎస్.ఎం.ఎ ఖుద్దూస్ తెలిపారు. ఈ కమిటి ఆస్తిపన్నుల ఎసెస్‌మెంట్లు పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. పూర్వపు రివిజన్ పైన దాదాపు 400 అపీళ్ళు అపరిష్కృతంగా ఉన్నాయని డాక్టర్ దక్షిణామూర్తి చెప్పారు ఇటీవలి ఎసెస్‌మెంటుపైన దాదాపు 800 అపీళ్ళు దాఖలు చేశారని కూడా ఆయన అన్నారు.

ఆదాయపన్ను కౌన్సిల్ అదనపు కానిటరీ సిబ్బందిని శాశ్వత పద్ధతిపైన కాంటన్ చేశారు.

ప్రారంభంలో, కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్ రావుకు, పురపాలక సంఘ భవనంలో సెప్టెంబర్ 26వ తేదీనాడు హారతి స్వాగతం చేయటానికి అయ్యే ఖర్చును మంజూరు చేశారు.

అత్యవసర చర్యగా ఎలెక్ట్రిక్ స్తంభాలు బల్బులు తొలగించిన పోల్ట్ కింద నాయిలు దీపాలు ఏర్పాటు చేయటానికి కౌన్సిల్ సమావేశంలో తీర్మానం జనరేటర్ పంపిన ఎస్టిమేటును ఆమోదించారు.

విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజనీరు, ఆర్థిక వ్యయకర్తగా ప్రణాళిక కృష్ణలంకలోని ఆల్టర్నేటివు వీధి బల్బులు తీసివేయించకూడదని, అలా తీసివాటిని తిరిగి పెట్టించాలని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు.

ప్రస్తుత రాజ్యాంగం మార్చకపోతే సంఘర్షణ తప్పదు

కెన్యా ప్రధాని హెచ్చరిక

లండన్, సెప్టెంబర్ 26 (రాయిటర్)

ప్రస్తుత రాజ్యాంగ చట్టమును అవసరంగా మార్చకపోతే అరాజకమయ పరిస్థితి వస్తుందని, స్వాతంత్ర్యావతరణ జరిగిన వెంటనే సంఘర్షణకు కారణమౌతుందని కెన్యా ప్రధాని జోమో కెనియాట యిన్యాళ బిటన్‌ను హెచ్చరించారు

స్వపరిపాలన అధికార గల తూరుపు ఆఫ్రికా కాలనీకి డిసెంబరు నెల 12వ తేదీనాడు స్వాతంత్ర్యావతరణ జరుగుతుంది

ప్రధాని పోత్సవం జరిగిన తరువాత ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కాలనీ సెక్రటరీ కాలనీ వెలు కార్యదర్శి శ్రీ డంకన్ సాండిస్ కెన్యా ప్రభుత్వ ప్రతినిధులతోను, ప్రధాన యూరపియన్ వర్గాల ప్రతినిధులతోను ప్రత్యేకంగా విడివిడిగా సంప్రదింపులు జరిపారు

ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలను గురించి అధికార బిలటలాలా సమస్యలన్నిటిని గురించి, ప్రభుత్వానికి ప్రతిపక్షాలకుగల పరస్పర విరుద్ధ దృక్పథాలలో పరస్పరమైన పరిణామమును కలిగించి పామరస్యము ఏర్పరచటానికి మార్గములు కనిపెట్టటానికి ప్రయత్నించారని వెల్లడి అయినట్లు తెలుస్తున్నారు.

అకోబర్ 4 న గాంబియాకు స్వపరిపాలన

లండన్, సెప్టెంబర్ 26

ఆఫ్రికా పశ్చిమ ప్రాంతంలో బిటన్ కడపటి వలస గాంబియా అక్టోబరు 4వ తేదీ నుండి దేశ వ్యవహారాలలో స్వపరిపాలనను పొందుతుందని, బ్రిటిష్ వలస కార్యాలయం నిన్న ప్రకటించింది.

వలస ప్రాంతం, రక్షిత ప్రాంతం కలిసి సుమారు 4 000 చదరపు మైళ్ళ పొడవుగల గాంబియాలో 300 000 మంది వలసలు నివసిస్తున్నారు గాంబియాకు స్వపరిపాలనను మంజూరు చేయాలని తీసుకున్న నిర్ణయంవల్ల గాంబియా స్వాతంత్ర్యానికి చివరి మెట్టుమీద నిలిచింది.

ఆంగ్లేయ వర్తకులు యీ ప్రాంతంలో వలసరాజ్యం చేసుకోవటానికి 1588 లో చార్టర్లను మంజూరు చేసినప్పటి నుండి గాంబియాలో ఆంగ్లేయుల పలుకుబడి ప్రాముఖ్యత మైంది.

బీహార్ నూతన మంత్రుల నియామకంలో సామర్థ్యానికి పరిగణన

పాట్నా సెప్టెంబర్ 26

తన మంత్రివర్గ సభ్యులను ఎన్నుకునే సందర్భంలో ఆయా మంత్రుల శక్తిసామర్థ్యాలను ప్రధానంగా పరిగణించగలనని, బీహార్ ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అణుశక్తి పరికరాలతో ఉపగ్రహ ప్రయోగం

వాషింగ్టన్, సెప్టెంబర్ 26

అణుశక్తితో పనిచేసే పరికరాలను అమర్చిన ఉపగ్రహాన్ని త్వరలో భూమి కక్ష్యలోకి ప్రయోగించనున్నట్టు అమెరికా అణుశక్తిసంఘం నిన్న ఇక్కడ ప్రకటించింది.

పి.యస్.పి. జాతీయ కార్యవర్గ సమావేశం

దేశపరిస్థితిపై సభ్యుల చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై దేశంలోని రాజకీయ పరిస్థితి గురించి, ముఖ్యంగా కామరాజ్ పథకం దృష్ట్యా సంభవించిన పరిణామాలను గురించి చర్చలు జరిపింది. శ్రీ అశోక్ మెహతా ప్లానింగ్ కమిషన్ డెప్యూటి చైర్మన్ పదవిని అంగీకరించడ భోపాల్ తీర్మానానికి విరుద్ధంగా ఉన్నదని కొందరు సభ్యులు అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు

నిశ్చితమైన కాంగ్రెస్ వ్యతిరేక విధానం భోపాల్ తీర్మానంలో పేర్కొనబడింది.

కొరియా సమస్యపై చర్చ సమితి నియమావళికి విరుదమట

ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి ప్రకటన

టోక్యో, సెప్టెంబర్ 26 (ఎ. యస్. పి) "కొరియా సమస్య"ను జనరల్ అసెంబ్లీ చర్చకు స్వీకరించడం సమితి నియమావళికి విరుద్ధమని ఉత్తరకొరియా విదేశాంగ మంత్రి ప్రకటించినట్టు పాంగ్యోంగ్ రేడియో నిన్న రాత్రి పేర్కొన్నది.

దక్షిణ కొరియా మంది అమెరికన్ సేనల ఉపసంహరణ కొరియా సమస్య శాంతియుత పరిష్కారానికి ప్రాథమిక అవసరాలక అని ఆయన ప్రకటించారు.

నూతన మంత్రివర్గాల ఏర్పాటుపై పార్లమెంటరీ బోర్డు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 యు ఎస్ ఐ యు పి., మధ్యప్రదేశ్, బీహార్ ఒరిస్సా, మద్రాసురాష్ట్రాల కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులతో కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నూతన మంత్రివర్గాల ఏర్పాటుపై త్వరలో చర్చలు జరుపుతుంది.

ఒకటి రెండు రోజులలో ఈ కొత్త నాయకులంతా ఢిల్లీకి వచ్చేస్తారు.

యుద్ధ రంగంలో సైనికుల విధి నిర్వహణ దీక్ష

లెఫ్టినెంట్ జనరల్ థోరట్ రేడియో ప్రసంగం

బొంబాయి, సెప్టెంబర్ 25

"వీరు మన జవాన్లు. తమ కోరికలను పంచుకొనడానికి వారికి ప్రేమపూర్వకమైన యూనియను సంఘాలు లేవు వారికి అవి అవసరమూ లేదు. ఉత్తర్వులను వారెన్నడూ ధిక్కరించరు దైవంపట్ల, దేశంపట్ల తమ విధ్యుక్త ధర్మాలను నిర్వహిస్తారు. అశేష ప్రజల స్వాతంత్ర్య రక్షణకు వేలాదిమంది జవాన్లు ధైర్యంగా ప్రాణాలర్పిస్తున్నారు. మిగిలివున్నవారు తమ ధర్మాన్ని పరాక్రమంగా నిర్వహించాలన్న నిత్య ప్రతిజ్ఞతో, భవిష్యత్తులో అట్టి అవకాశాలువస్తే ఎదుర్కొనగలదీక్షతో శపిస్తున్నారు. మనంకూడ వారిఆదర్శాలను అనుసరించ గలిగితే మనం పొందించలే దేముంది? భూతల స్వర్గాన్ని సృష్టించగలం" అని లెఫ్టినెంటు జనరలు యస్ పి పి థోరట్ ఆకాశవాణి బొంబాయి కేంద్రంనుండి "జవాను జీవితచిత్రం" అన్న విషయంపై యిచ్చిన ప్రసంగంలో పేర్కొన్నారు,

మన సైన్యంలో నిర్భంధంగా చేర్చుకున్న జవాను ఒక్కరూ లేరని, అందరూ యథేచ్ఛగా చేరినవారేనని ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ ఎట్టి పీడిలేకుండా యథేచ్ఛగా చేరిన జవాన్లు గలైన మన్యాలలో మన దొకటనీ, అందుకు మనం గర్వపడాలనీ లెఫ్టినెంటు జనరల్ థోరట్ ఉద్ఘాటించారు.

ఆయన తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"జవాన్లు గ్రామ ప్రాంతాలనుంచి వచ్చిన వారైనా వారలో ఉత్సాహం, హుషారైన అపారంగా వున్నాయి జాతి సైన్యంలో చేరడానికి వచ్చినప్పుడు పాధారణంగా ధోవతి చొక్కాలతో చక్కా వచ్చాడు, యూనిఫారం ధరించడం ఎల్లాగో కూడ అప్పటికి తెలియదు. అయినా త్వరలోనే యూనిఫారం ధరించి దేవదూత తెలుసుకుంటాడు. కొద్ది రోజుల తరాత మంచి పరేడ్ బందీగా తయారైన సైన్యంలో చేరడానికి వచ్చినప్పుడు బూట్లు పరిగా తొడుక్కోడం దేవతానటువంటి మాత్రభాష తప్ప మరో భాష ఒక్క ముక్క తెలియని అవాగ్రక బాలుడు. యితడేనా అని పిస్తుంది,

పిపాయి పాలిపదిక శిక్షణ గురించుకుని యుద్ధ రంగంలోకి వెళ్లే రోజుకోసం ఎదురు చూస్తూవుంటాడు. ఆ సు వివరిత కష్ట నష్టాలకు గురికావలి వుంటుందనీ, గాయాలు తగిలే ప్రమాదం మరణించే ప్రమాదం వున్నాయని అతనికి తెలుసు. అయినా వెనక్కు జంకడు శత్రువుపై లంఘించే, తన శౌర్య పరాక్రమాలను ప్రదర్శించే మదివనలోపం అతనికి ఎదురు చూస్తువుంటాడు.

సైనికులు యుద్ధ సమయంలో అనేక సాధక బాధకాలకు గురికావలివుంది. తినటానికి తిండి, త్రాగడానికి నిరుదొరకని సందర్భాలుంటాయి. పరటఎండలో మలపటల మాడవలసి వస్తుంది. గడ్డు చలిలో బిగుసుకు పోయే ప్రమాదం వుంది. కుంభవర్షంలో తడిసి ముదయి కొన్ని రోజులపాటు తడి దుస్తులతోనే వుండవలసి వస్తుంది. నిద్ర, విశ్రాంతి వుండవు అవన్నీ జవాన్లు ఎదుర్కొనవలసిన కష్టాలు, అయినా కాటున్నింటికీ అతడు నిర్వికార నిద్దాగా వుంటాడు.

బర్మాలో ఒకసారి విపరీత వర్షాలకు గురై మన సైనికులు కొద్దిరోజుల పాటు తడి దుస్తులతో ఉండవలసివచ్చింది సరఫరా మార్గాలకు ప్రతిబంధకాలు ఎర్పడి తీవ్రమగు ఆహారంతోనూ, యింకా కష్టపడు అవలు ఆహారం లేకుండామా వారు గడపవలసి వస్తుంది. కొరియాలో ఉష్ణోగ్రత- 30 డిగ్రీలున్న పరిస్థితిలో వారు పనిచేయవలసి వచ్చి ఎట్టి ఫిర్యాదూ చేయలేదు. శాంతికాలంలో ఫిర్యాదులు చేస్తే చేసారుగాని యుద్ధకాలంలో సైనికులుఫిర్యాదులు చేయనే చేయరు.

జవాన్ల ధైర్య సాహసాలు, విధేయత, పనితనాన్ని గురించి చెప్పడానికి అనేక ఉదాహరణలున్నాయి కిందటి యుద్ధంలోని ఒక సంఘటన జ్ఞప్తికి వచ్చింది. "జాగాలోతుగా త్రవ్విన కందకాలలో నుండి శత్రువుపై మన సైనికులు కాడి చేస్తున్నారు కాడిని తటుకోడం కష్టమైనా శత్రువు వెనక్కు కదలనూ లేదు లొంగిపోనూ లేదు వారి మీదదెబ్బకొట్టి నిర్మూలించడ మొక్కటే మార్గం. జపనీయులతో జరిపిన ఆరాడి దేవతలు సైతం మెచ్చదగినదిగా వుంది. మన జవాన్లు 50 గజాల దూరం మంచి తుపాకులు పేలుస్తూ పెద్దపెద్ద అరుపులు అరుస్తూ శత్రువుల కందకం వద్దకు నడిచారు కందకం వద్దకు చేరగానే శత్రువులు కూడ మన సైనికుల మీదకు లంఘించారు మన సైనికులు దెబ్బతిన్న పులుల వలె వారి మీదకురికి బాహాబాహి యుద్ధం చేశారు. పద్దెనిమిదేళ్లు గడిచిన తర్వాత కూడ ఆ సంఘటన బాగా కళకళ కట్టినటువున్నది. మన జవాన్ల ఆ సమయ ధైర్య పరాక్రమాలు స్ఫురణకు వచ్చినవుడల్లా జవాళ్ళు గగుర్పొడిచి విజయ గర్వంతో జాతిమన్ను సంతోషిస్తుంది.

వచ్చేనెల "మఫిలిండో" రాజ్యాల అధినేతల సమావేశం సంభవం

మనిలా, సెప్టెంబరు 26 (రాయిటర్)

ప్రాంతీయ సహకార పాధ్యక్షులు ఫిలిపైన్స్, న్యూజిలాండ్, ఇండోనేషియా, ఫిలిప్పైయిన్స్ జపాన్ దేశాల అధినేతల శిఖరాగ్ర సమావేశం జరపాలని జపాన్ ప్రధాని శ్రీ హాయాడో ఇకెడా వేడు సూచించినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలిపారు

ఫిలిప్పెయిన్స్ అధ్యక్షుడు మాకాపాగల్ తో శ్రీ ఇకెడా వేడు గంటసేపు చర్చలు జరిపారు. ఈ సమయంలో జపాన్ ప్రధాని పై విధంగా సూచించినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలిపారు

ఎఫ్. విలేకరి ఇలా వ్రాస్తున్నారు: సబేసియా వివాదం పరిష్కారాల కొరకు దక్షిణ అమెరికాలో శ్రీ ఇకెడా పర్యటించారు, ఈ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపగలమని మాత్రం మాకాపాగల్ కు ఆయన సూచించలేదు,

అయితే, ఈ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి ఇక్కడ సంసిద్ధత ప్రకటించగా శ్రీ మాలి పాగల్ మర్యాదగా నిరాకరించారని అధికార వర్గాలవారు అన్నారు.

ఆగ్నేయాసియా దేశమైన థాయ్‌లాండ్ మధ్యవర్తిత్వంతో "మఫిలిండో" రాజ్యాలే పరిష్కరించాలని ఆయన సమావేశ అభిప్రాయాన్ని ప్రకటించినట్టు ఫిలిప్పెయిన్స్ వర్గాలవారు తెలిపారు

ఈ వివాద పరిష్కారానికై బాంకాక్‌లో వచ్చేనెల రెండవ భారం "మఫిలిండో" రాజ్యాల అధినేతల సమావేశ జరిగే అవకాశాలు ఉన్నట్టు కూడా ఈ వర్గాలవారు తెలిపారు

ఇకెడా ఖండన

జపాన్, ఫిలిప్పెయిన్స్ ఆస్ట్రేలియా, ఇండోనేషియా న్యూజిలాండ్ అధినేతల సమావేశాన్ని ఏర్పాటుచేయమన్నట్టు వచ్చిన వార్తాయ ధార్లను ఖండించారని జపాన్ ప్రధాని ఇకెడా నేటి మధ్యాహ్నాన్నుఖండించారు.

మఫిలిండోకు సంబంధించిన మలేషియా వివాదంలో మధ్యవర్తిత్వం నెరపుతానని కూడా తాను సూచించలేదనడం వాస్తవంకాదని ఆయన ఖండించారు.

ఆకర్తాకు వెళ్ళేముందు అధ్యక్షభవనంవద్ద పత్రికా విలేకరులతో ప్రసంగిస్తు ఆయన ఇలా అన్నారు:

"ఏదు దేశాల అధినేతల శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు విషయంపై మాకాపాగల్ తో చర్చించలేదు, అసలు ఆసూచనే నేను చేయలేదు."

అమెరికా కెనడా, జపాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాల అధినేతల సమావేశం జరపాలనే యోచన అమెరికాకు ఉన్నట్టు ఆయన మాచిలాగా.

జపాన్ కూడా ఆసియాలో దేనినే విషయం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.

ఇంద్రకీలాద్రిపై అడవి నాటటానికి లక్ష రూపాయలు మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 25

ఇంద్ర కీలాద్రిపై అడవులను పాచే పథకానికిగాను కేంద్ర ప్రభుత్వం లక్షన్నర రూపాయలు మంజూరు చేసినట్టు విజయవాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ యస్. యం. ఖుద్దూస్ నిన్న ఇక్కడ తెలిపారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తు, ఈ పథకం అమలుపై మున్సిపల్ అధికారులతోటి, అటవీ శాఖ అధికారులతోటి చర్చలు జరిపినట్టు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని రెండు దశలలో అమలు పరుస్తారు.

ఇంద్రకీలాద్రిపై అడవిలేకపోవడమే విజయవాడ పట్టణంలో అధిక ఉష్ణోగ్రతకు కారణమని అందువల్ల శాస్త్రీయ పద్ధతులలో అడవి నాటటం ద్వారా ఉష్ణోగ్రతను తగ్గించవచ్చని విశ్వసిస్తున్నారు.

కరీంనగర్‌లో ప్రణాళికా విజయాలపై ప్రదర్శనం

హైదరాబాదు, సెప్టెంబరు 25

హైదరాబాదులోని కేంద్ర రేడియో సమాచార మంత్రిత్వశాఖ శాఖాలుకు చెందిన ప్రదర్శన కార్యాలయం వారు కరీంనగర్ లో ప్రభుత్వ జిల్లాపాధక పాఠశాలలో 1963 అక్టోబరు 7 వ తేదీ నుంచి 13 వ తేదీ వరకు 7 రోజులపాటు ప్రణాళికల కింద జరుగుతున్న రక్షణ కృషి, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే ఒక ప్రదర్శన ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రదర్శన ఈ వారం అంతా రోజూ సాయంత్రం 4 గంటలనుంచి రాత్రి 8 గంటవరకు తెరిచి ఉంచుతారు. దీనికి ప్రవేశ రుసుము లేదు ప్రదర్శన ఆవరణలో ప్రతిరోజూ సాయంత్రం పూట చలన చిత్ర ప్రదర్శనలు కూడా ఉంటాయి.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడంలో మా ప్రణాళికాబద్ధంగా మన జరిక పరిస్థితిని మెరుగు పరచడంలోనూ భారత ప్రజలు వహిస్తున్న ప్రముఖ పాత్ర రక్షణ కృషిని వివరించే పలు రకాల ఫొటోలు పటాలు మొదలైనవి ఇందులో ప్రదర్శిస్తారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణ సమస్య

అధిష్ఠానవర్గం పలహాకై మిశ్రా ఢిల్లీ పయనం

భోపాల్, సెప్టెంబరు 25 (పి.టి.ఐ.)

మధ్యప్రదేశ్ శాసన సభా కాంగ్రెస్ పార్టీ నూతన నాయకుడుగా ఎన్నికైన శ్రీ ద్వారకా ప్రసాద్ మిశ్రా మంత్రివర్గ నిర్మాణ విషయమై కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సలహా తీసుకోవడానికి నేడు రాత్రి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

ఎన్నిక కార్యక్రమానికి పర్యవేక్షకత్వం వహించిన కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడు శ్రీ జగ్జీవన్ రామ్ కూడా అదే రైలులో ఢిల్లీకి బయలేరారు

ఢిల్లీకి బయల్దేరడానికి ముందు శ్రీ మిశ్రా గవర్నరును, తనతో పోటీ చేసి ఓడిపోయిన శ్రీ శుక్లతో మలి కైవ్ తోను, కలిసి మాలోచనలు జరిపారు

మంత్రులు, కేబినెట్ మంత్రులు డిప్యూటి మంత్రులు-ఈ విధంగా త్రివిధ మంత్రులతో మంత్రివర్గం ఏర్పాటు చేయాలను కొంటున్నారనీ, మంత్రుల సంఖ్య అధిపానవర్గం నిర్ణయానుసారం ఉండగలదని ఆయన అన్నారు.

నూతన మంత్రివర్గంగా ధీ జయంతి వాడు ప్రమాణ స్వీకారం చేయడం శుభ సూచకం కాగలదని కూడా ఆయన అన్నారు

రవాణా మంత్రిత్వశాఖ ఇంజనీర్ల పరీక్ష ఫలితాలు

బొంబాయి, సెప్టెంబర్, 26

ఇంజనీర్లుగా యోగ్యతా ప్రమాణాలు బహూకరించటానికిగాను ఈ యేడు జూన్ నెలలో రవాణా మంత్రిత్వశాఖ యేర్పాటు చేసిన పరీక్షలో కృతార్థులైన అభ్యర్థులలో బొంబాయి కేంద్రంలో పరీక్షకు కూర్చున్న వారిలో శ్రీ అప్పల నరసయ్య, శ్రీ పర్వత్ లాల్ వ్యాస్ అయ్యర్ వున్నారు. వీరు 2 వ తరగతి ఇంజనీర్లు (ఆవిరి యంత్రాలు)గా కృతార్థులయ్యారు.

62 మంది యు. పి. కాంగ్రెస్ శాసన సభ్యుల రిక్విజిషన్

లక్నో సెప్టెంబర్ 25

ఆత్యయిక పరిస్థితిదృష్ట్యా గత సంవత్సరం భూమి శిస్తుపై చేసిన 25 శాతం పెంపుదలను ఉపసంహరించుకోమని ప్రభుత్వానికి సూచిస్తూ ఒక తీర్మానాన్ని చేపే విషయాన్ని పరిశీలించడానికి పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచెయ్యమని, 62 మంది కాంగ్రెసు శాసన సభ్యులు శాసన సభాధ్యక్షుడికి అందజేసిన ఒక విజ్ఞప్తి పత్రంలో కోరారు.

ఈ పత్రంపై సంతకం చేసినవారిలో కాంగ్రెస్ పార్టీలోని ఉభయపక్షాలవారు ఉన్నారు.

ఆంధ్రా కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 25

ఆంధ్రా కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు యజమానులు (గుంటూరు). ఆంధ్రా కేవలే చెక్కయిల్ వర్కర్ల యూనియను, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ అధ్యక్షులు శ్రీ సైదత్ అలీఖాన్ సమక్షంలో ఒక ఒప్పందానికి సంతకాలు చేశారు.

కార్మికుల వేతనాలు పెంపుదల మంజూరు చేయడానికి పరిపాలకులు అంగీకరించారు. కాంట్రాక్టుగా పనిచేస్తున్న జూనియరిటీ కిస్టులోవున్న ప్రకారం వరుసగా ఉద్యోగ ఖాళీలలో నియమించుకోవడానికికూడా పరిపాలకులు అంగీకరించారు

ఈ ఒప్పందంతో మిల్లు కార్మికులకు 49 వేల రూపాయలు లభిస్తాయని, 150 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగాలు లభిస్తాయని, ఐ యన్ టి యు సి కార్యదర్శి శ్రీ వి. జగన్నాథరావు తెలియజేశారు

టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు

విజయవాడ సెప్టెంబర్ 25

ఆదివారంనాడు శ్రీ హెచ్ ఎడి మోంటే అధ్యక్షతన టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్ వార్షికసభ్య సమావేశం జరిగింది ఈ క్రింది వారిని కార్యనిర్వాహక వర్గ సభ్యులు ఎన్నుకున్నారు:

శ్రీ డి. మోంటే-అధ్యక్షులు, శ్రీ టి యస్. మందరరావు-ఉపాధ్యక్షులు, శ్రీ వి. హెచ్ నిరాంజనీయులు-కార్యదర్శి, శ్రీ పై. చన్నప్ప-కోశాధికారి శ్రీ చంద్రశేఖరరావు, శ్రీ లాల్ హెచ్ హెచ్, శ్రీ రామస్వామి శ్రీ వరదిమోరావు-ఉపకార్యదర్శులు.

ఆకాశవాణి

శని వారం 28-9-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6-30 మంగళాశాసనం, కార్యక్రమ వివరణ 6-40 అంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 బృందగానం: సంప్రదాయపు భక్తిపాటలు 7-45 దేశభక్తిపాటలు (హిందీ) 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 విజయవాడవలె 8-30 విజయవాడవలె 9-00 కార్యక్రమ సూచన, ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 1-30 లలిత సంగీతం: ఎస్. గోపాలకృష్ణం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు విలేకరి 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు విలేకరి 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందం పిల్లల కార్యక్రమము 4-00 ప్రసారసమాప్తి.

సా 6-00 సాంకేతికపరమైనవి 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రసంగం 6-20 సరస్ ఉర్దూలో కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 ఘజలేం: మధురి వాత్సవ 7-25 లోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 హైదరాబాదు విలేకరి 7-45 అభిజ్ఞుల అభిప్రాయం 8-00 ప్రసంగం (ఉర్దూ) 8-10 విరామసంగీతం 8-25 విరామసంగీతం 8-40 విరామసంగీతం 8-45 పరిచయపత్రం మరువాత వార్తలు 9-15 వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం సంప్రదాయ భక్తిసంగీతం (ఢిల్లీనుండి రిలే) 11-00 అంగ్లంలో వార్తలు 1-05 కాపరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

కడప

252.1 మీ 1190 కిలోహెర్జ్

(హైదరాబాదు సూత్రమే)

89.42 మీ (3355 కిలోహెర్జ్)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మ 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 కాశావరణ సూచన ఎస్. వెంకటరామన్ 2-30 ప్రసార సమాప్తి.

3-30 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామసీమల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామసీమల కార్యక్రమము 7-30 ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7-40 విరామసంగీతం 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 ఎస్ వెంకటరామన్ 8-15 హైదరాబాద్ ఎ వలె 8-25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 11-05 కాశావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6.40 అంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 వాద్యబృందము 8-00 అంగములో వార్తలు 8-15 దేశభక్తి గేయాలు 8-30 నైదురూపకృష్ణమూర్తి 9-00 ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికులకార్యక్రమము (హైదరాబాద్ నుండిరిలే) 1-30 భారత దేశం: చైనాభారం 1-40 తెలుగులో వార్తలు 2-00 కాశావరణ సూచన 3-00 ప్రసారసమాప్తి.

సా 5-00 సాంకేతికపరమైనవి 5-05 ప్రాంతీయ వార్తలు 5-15 కవితా విశేషం 5-20 గ్రామసీమల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామసీమల కార్యక్రమము 7-30 జాతీరాజమీత ఎమ్. జానకిరామయ్య 7-40 విరామ సంగీతం 7-45 అభిజ్ఞుల అభిప్రాయం (హైదరాబాద్ నుండిరిలే) 8-00 ఫిల్మ్ సంగీతం 8-40 లలిత సంగీతం 9-00 అంగ్లములో వార్తలు 9-25 పల్లెపాట 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము సంప్రదాయ భక్తి సంగీతం (ఢిల్లీనుండిరిలే) 11-00 అంగ్లములో వార్తలు 11-05 కాశావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

భారతదేశంపై చైనా తిరిగి దాడిచేస్తుందా?

(2వ పేజీ తరువాయి)

డం ఇవన్నీ మరింత దృఢపడుతున్నాయి లోక సభలో రక్షణమంత్రి చెప్పినట్లు, కిందటి మే నెలనుంచి చైనా మన అంతరిక్ష సరిహద్దులను అతిక్రమించింది వీటిలో కలిపితే చైనా ఈయేడు మొదటినుంచి మొత్తం 27 సార్లు మన అంతరిక్ష సరిహద్దులను అతిక్రమించిందన్నమాట. అందోళన కలిగించే విషయమేమంటే, ఈ అతిక్రమణలు చాలావరకు, కొంతకాలంగా శాంతంగా వుంటున్న మధ్యకాలంలోనే జరిగాయి.

కొనసాగిన అనుభవంమీద మనకి ఎత్తులన్నీ ఇప్పుడు బాగా అర్థమయ్యాయి. ఇలా అప్పుడప్పుడు సరిహద్దులను అతిక్రమించటం వలన చైనా కాకు రెండు లాభాలున్నాయి దీనివలన మనం ఎంత మరుగ్గా వు

సెంట్రల్ రైల్వే

1-10-1963 తేదీనుంచి అమలులోనికి వచ్చే రైళ్ల రాకపోకల సమయాలలోని ముఖ్యాంశాలు దిగువ తెలుపబడినవి.

ప్రవేశపెట్టబడిన కొత్త రైళ్లు

భూపావలీ మరియు బాంబూర్ మధ్య కొత్త ప్యాసింజరు రైలు అదనంగా ప్రవేశపెట్టబడినది. ఈ కొత్త రైలు దిగువ తెలిపిన సమయాలలో నడచును:

881 దిగువ			882 ఎగువ	
గం॥ ని॥			గం॥ ని॥	
11-00	బ. స.	భూపావల్	చే. స.	23-20
23-30	చే. స.	బాంబూర్	బ. స.	9-30

న్యూఢిల్లీ మరియు ఫరీదాబాద్‌ల నడుమ ఇటు అటు కూడా ఒక పటల్ ఎక్స్‌ప్రెస్ ప్రవేశపెట్టబడినది. ఈ కొత్త పటల్స్ క్రింద తెలిపిన సమయాలలో నడచును.

1. ఎన్. డి. ఎఫ్	ఫరీదాబాద్	బ. స.	7-25	గంటలు
	న్యూఢిల్లీ	చే. స.	8-30	,,
2. ఎన్. డి. ఎఫ్	న్యూ ఢిల్లీ	బ. స.	6-15	,,
	ఫరీదాబాద్	చే. స.	7-10	,,

రాయచూరు మరియు సికింద్రాబాద్‌ల నడుమ రాత్రిపూట నడిచే డైరెక్ట్ రైలు ఒకటి దిగువ తెల్పిన సమయాలలో నడిచేటట్లు ప్రవేశపెట్టబడినది.

883 దిగువ			884 ఎగువ	
గం॥ ని			గం॥ ని	
22-10	బ. స.	రాయచూర్	చే. స.	18-05
1-55	చే. స.	వాడి	బ. స.	14-35
2-25	బ. స.	వాడి	చే. స.	13-55
9-55	చే. స.	సికిందరాబాద్	బ. స.	7-10

క్రొయిన్ సర్వీసుల రూపంలో మార్పులు

35 దిగువ/36 ఎగువ విలాస్‌పూర్-బీనా ప్యాసింజరు రైళ్లు భోపాల్ వరకు పొడిగించబడినవి. ఈ రైళ్లు కట్ని, బీనాల మీదుగా నడచును.

ఇప్పుడు నడుస్తున్న 471 దిగువ/472 ఎగువ సికిందరాబాద్-వాడీ పేట ప్యాసింజరును, మరియు 335దిగువ/336 ఎగువ బాగపూర్-వాడి పేట రైళ్లను కలిపి వేయడంద్వారా హైదరాబాద్-బాగపూర్ మధ్య ఒక డైరెక్ట్ రైలు ప్రవేశపెట్టబడినది.

ప్రస్తుతం కట్ని-భోపాల్ ల మధ్య నడుస్తున్న 505 దిగువ/506 ఎగువ ప్యాసింజరు కట్ని బీనాలమధ్య నడచును.

భూపావలీ-ఝాన్సీలమధ్య నడుస్తున్న 355 దిగువ/356 ఎగువ ప్యాసింజరురైళ్లు, భూపావలీ-ఇటార్సీ మరియు ఇటార్సీ-ఝాన్సీలమధ్య నడిపేటట్టు విభజించబడినది.

విద్యార్థులు, కోర్టుపనులు ఉన్నవారు మొదలైనవారికి సౌకర్యంగా ఉండేటట్టు ఇటార్సీ-జబల్‌పూర్ సెక్షనులో ఉదయం ఒక రైలు నడపడంకోసం 339 దిగువ బాగపూర్-అలహాబాద్ ప్యాసింజరురైలు ఇటార్సీలో ఉదయం 4గంటలకు బయలుదేరి జబల్‌పూర్‌కు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుంది. అదేవిధంగా 390 ఎగువ రైలు జబల్‌పూర్‌లో ఉదయం 6-30 గంటలకు బయలుదేరి సాయంత్రం 4-30 గంటలకు ఇటార్సీ చేరుకుంటుంది.

ప్రస్తుతం బొంబాయి వి. టి. లో ఉదయం 5-45 గంటలకు బయలు దేరుతున్న 27 దిగువ వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలు. దాదర్‌లో పశ్చిమ రైల్వే రైళ్లకు కనెక్షన్ ఇచ్చేటట్లు బొంబాయి వి. టి.లో ఉదయం 7-45 గంటలకు బయలుదేరును.

త్రూ, మరియు సెక్షనల్ కోచీలు

బొంబాయి-భూపావల్‌ల నడుమ 27 దిగువ/28 ఎగువ వారణాసి ఎక్స్‌ప్రెస్ రైళ్లతో ఒక మూడవ తరగతి పెట్టె నడుపబడును.

471 దిగువ/18 దిగువ రైళ్లలో ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మద్రాసు వరకు నడుపబడుతున్న మూడవతరగతి పెట్టె, 336 హైదరాబాద్-నాగపూర్ ప్యాసింజరు/18 ఎగువ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు గణించబడుతుంది. బలార్షా మరియు భద్రావలంరోడ్‌లమధ్య 385/387/467 మరియు 438/398/896 రైళ్లతో ఇప్పుడు నడుపబడుతున్న ఒక మూడవతరగతి సెక్షనల్ పెట్టె రద్దు చేయబడినది.

బీనాకు 1-10-63 తేదీన ఉదయం 3-55 గంటలకు చేరుకునే 506 ఎగువ రైలు బీనాలో నిలిపివేయబడుతుంది.

30-9-63 న తేదీన 20-00 గంటలకు బయలుదేరవలసిన 505 దిగువ రైలు 1-10-63వ తేదీన 506 దిగువ ఎక్స్-బీనా రైలు కొత్త సమయాలలో బయలుదేరును.

1-10-63 తేదీన ఉదయం 9-55 గంటలకు వాడీపేట చేరుకునే 335 దిగువ రైలు హైదరాబాదుకు మార్పుచేయబడిన వేళల ప్రకారం నడుచును.

ప్రస్తుతం రాయచూరులో 0-10 గంటలకు బయలుదేరే 328 దిగువ రైలు, 1-10-63 న కూడా ఇప్పుడున్న వేళలకే నడుస్తుంది.

30-9-63 తేదీన పూనాలో 22-05 గంటలకు బయలుదేరే 327 దిగువ రైలు సికిందరాబాద్ వరకు నడుస్తుంది.

కొత్త కనెక్షన్లు

32 ఎగువ సికిందరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్ రైలు కుర్దువాడిలో 7 కుర్దువాడి-మిరాజ్ మిస్సెంజరు రైలుకు మరియు లాతూర్ వైపునకు 4 కుర్దువాడి-లాతూర్ రైలుకు కనెక్షను ఇస్తుంది.

5 దిగువ పంజాబ్ మెయిలు మన్మాడ్‌లో 552 ఎగువ గోదావరి వ్యాలీ ఎక్స్‌ప్రెస్‌కు కనెక్షను ఇస్తుంది.

27 దిగువ వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలు ఖాండ్వాలో పశ్చిమ రైల్వే రైలును 71 ఎగువ అజ్మీర్-ఖాండ్వా ప్యాసింజరుకు కనెక్షను ఇస్తుంది.

31 దిగువ/32 ఎగువ బొంబాయి-సికిందరాబాదు ఎక్స్‌ప్రెస్ ఇ. హైదరాబాదులో 387 దిగువ 338 ఎగువ హైదరాబాద్-బెజవాడ ప్యాసింజరు రైళ్లకు కనెక్షను నిస్తుంది.

35 దిగువ భోపాల్-బిలాస్‌పూర్ ఫాస్ట్ ప్యాసింజరు రైలు పశ్చిమ రైల్వేయొక్క 92 ఎగువ బీనా-కోటరైలుకు బీనాలో కనెక్షను నిస్తుంది.

27 దిగువ/28 ఎగువ బొంబాయి-వారణాసి ఎక్స్‌ప్రెస్ రైళ్ళు మరియు 509 దిగువ/510 ఎగువ జబల్‌పూర్-బీనా ప్యాసింజర్ రైలు, సౌత్‌ఈస్టర్న్ రైల్వేయొక్క 408 దిగువ/407 ఎగువ కట్ని-బిలాస్‌పూర్ ప్యాసింజరు రైళ్ళకు కట్నిలో కనెక్షను నిస్తాయి.

524 ఎగువ మానిక్‌పూర్-ఝాన్సీ ప్యాసింజరు రైలు ఝాన్సీలో 356 ఎగువ ఝాన్సీ-ఇటార్సీ ప్యాసింజరుకు కనెక్షను నిస్తుంది

330 ఎగువ రాయచూర్-పూనా ప్యాసింజరు రైలు దక్షిణ రైల్వేకు చెందిన 91 ఎగువ రైలుకు రాయచూర్‌లో కనెక్షను నిస్తుంది.

355 దిగువ/356 ఎగువ ఇటార్సీ-ఝాన్సీ ప్యాసింజరు. పశ్చిమరైల్వేకు చెందిన 94 ఎగువ రైలుకు బీనాలో కనెక్షను నిస్తుంది. 357 దిగువ ఇటార్సీ-ఝాన్సీ ప్యాసింజరురైలు ఝాన్సీలో 529 దిగువ ఝాన్సీ-కాన్పూరు ప్యాసింజరుకు కనెక్షను నిస్తుంది.

362 ఎగువ న్యూఢిల్లీ/ఆగ్రా కంటోన్మెంటు ప్యాసింజరు రైలు, మథురాలో పశ్చిమరైల్వేకు చెందిన 58 ఎగువ ప్యాసింజరుకు కనెక్షను నిస్తుంది.

రైళ్లఆగే కొత్త స్టేషను

31 దిగువ/32 ఎగువ బొంబాయి-సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు భిగ్వాన్‌లో ఆగుతుంది

31 దిగువ బొంబాయి-సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు దాదర్‌లో ఆగుతుంది

1 దిగువ/2 ఎగువ బొంబాయి-హౌరా మెయిలు నాగపూర్ మీదుగా దౌలాలీలో ఆగుతుంది.

15 దిగువ/16 ఎగువ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు జెల్లంపల్లి మరియు పోర్ డాంగ్రీలలో ఆగుతాయి. (రాత్రనుండంలో ఈ రైళ్ళు ఇక ఆగవు)

204 ఎగువ పూనా-బొంబాయి మెయిలు దెహూరోడ్‌లో ఆగును.

45 ఎగువ పూరి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు నంగపల్లి, రాయగిరి వీవీనగర్, ఘటకేసర్ మౌలాలీలలో ఆగును

48 ఎగువ పూరి-హైదరాబాద్ ప్యాసింజరు పెండియాల్, రఘునాథ్

స్వస్తిక్ కంపెనీ మౌల్డర్ నిరశన దీక్ష

సికిందరాబాద్, సెప్టెంబర్ 26

మహీరాబాద్‌లోని స్వస్తిక్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలో మౌల్డర్‌గా పని చేసున్న శ్రీ వి. హరాయణ; యజమానులు సామాన్యంగాయిస్తున్న లోనమయివ్వనందుకు నిరసనగా పాగిస్తున్న నిరాహారదీక్ష టికి 16వ రోజు.

మహాత్మాగాంధీరోడ్డుమీదవున్నగుంటి అండ్ కంపెనీముందు నిరసనగా చిన్న పాకలో, నుంచుంమీద అతడు పడుకొనివున్నాడు, అతని వయస్సు 24 సంవత్సరాలు, ఒక విద్యార్థి. నీరసంగా పాలిపోయి కనిపిస్తున్నాడు కొద్దిగామాట్లాడగలుగుతున్నాడు కాని, నీరసంవల్ల ప్రతిరోజు స్నానం చెయ్యటం మానివేశాడు అతనితోటి పనివారు ప్రతిరోజు వచ్చి చూచిపోతున్నారు. బాహ్యావరణం బాగుండనప్పటికి అపాకలో, ఆ నుంచుమీదే అతడుపండుకుంటున్నాడు స్వస్తిక్ మన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ కొంతకాలం క్రిందే "లాక్-అవుట్"ను ప్రకటించిందని వని వారంటున్నారు.

వాణిజ్య భూమి

సిర్పూర్ పేపర్ మిల్లు వాటాల ధర తగ్గుముఖం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 పిటిఐ

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నిన్న భారీయెత్తున వ్యాపారం జరగగా వేట వ్యాపారం ఒక్క సిర్పూర్ పేపర్ మిల్లు వాటాలకు మాత్రమే పరిమితమైనది వేట ముగింపు సమయానికి సిర్పూర్ పేపర్ మిల్లు వాటాల ధరలో వేట ముగింపు ధరకంటె 12 నయాపైసలు తగ్గినది.

ముగింపు ధరలు

ఆర్డినరీ - అజాంజాహి 67-50 డిబెంచర్ 7-00, సర్‌సిల్క్ 9-00, యం.యస్ కె 1-75 ఎస్కార్ట్స్ పాహి 45-00, ఆల్విన్ మెటల్స్ 11-00 ఎస్టర్నస్ 31-50, ఎస్ స్ట్రిక్స్ (కొంత మొత్తం చెల్లించిన వాటాధనం) 12-00, కెమికల్ ఫారమ్ 21-25 కెమికల్ పెర్టిలైజర్స్ 10-00, బయోకెమికల్స్ 4-12 విజాస్‌షుగర్ 59-10, సింగరేణి 10-40, వజీర్ సుల్తాన్ 22-00 రోలర్ ఫ్లోర్ 3-31 హైదరాబాద్ పాటరీస్ 11-20 సిర్పూర్ పేపర్ 12-63, తుంగభద్ర ఇండస్ట్రీస్ 8-50 అప్పెల్టాస్ సిమెంట్ 18-75

ప్రిఫరెన్స్: — యం. ఎస్. రైల్వే 6 శాతం 220-00 6 శాతం 24-00; సిమామ్ షుగర్ 5 శాతం 24-00, 4 శాతం 90-00; సిర్పూర్ పేపర్ 6 శాతం 80-55; సర్‌సిల్క్ 6 శాతం 92-00; వజీర్ సుల్తాన్ 7 శాతం 95-55.

డిబెంచర్స్: - ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి బాండు 4 1/4 శాతం 92-00 ఎస్. జి. సిమెంట్లు 2 1/2 శాతం 84-00

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు కుదురుపోకుండా హెచ్చుతగ్గుల వాతావరణ కొనసాగిన ఫలితంగా వాటాలమీద మరింత గిరాకీ లభించి ధరలు హెచ్చిచడంలో పరిమితంగాయి వేట వ్యాపారం అనిశ్చిత వాతావరణంలో అంతర్జాతీయ వ్యాపారస్థులు ఆసక్తి చూపిన ఫలితంగా కొద్ది వేవటలోనే వాటాల ధరలకు గిరాకీ పెరిగింది.

ముగింపుధరలు:- కాకా అరిపరి 141-25, ఇండియన్ బరన్ 22-43, ప్యాండర్స్ 81-00 స్వదేశీ 250 కోహినూర్ 317-50 బొంబాయి డయింగ్ 63-20, సెంబరీ 589-50, ఇండియన్ డైస్టఫ్ 372--50, కాకా ఇంజనీరింగ్ 280-50, వేవనల్ రేయన్ 368-60, తెలాపూర్ షుగర్ 199-00, అపోలోటెక్స్ 5 ట్ 149-50. బొంబాయి బర్మా 64-00, ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 160-50, స్కాడియా స్కీమ్ 12-48 కాకాకెమికల్స్ 17-40 హిందీ మోటార్స్ 18-23 ప్రీమియర్ ఆటో 1 5-00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కోరాయ్ ఇండస్ట్రీస్ వాటాలపట్ల వ్యాపారస్థులు అధికాసక్తి చూపిన ఫలితంగా కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు అన్నిటికంటె అతంపేని వాటాలకే గిరాకీ లభించింది మిగతా కంపెనీల వాటాల ధరలు లోగడి స్థాయిమండి దిగజారాయి.

ముగింపు ధరలు

ఇండియన్ బరన్స్ 23-50, టెక్స్ మాకో 27-45, ఇండియన్ కాపర్స్ 5-07, వెస్ట్ కాస్ట్ 34-25, బరిలర్స్ 16-07, హౌరా 18-32, బిర్లాపస్ 32-69 టరియంట్స్ 33-45 (బ్రిగోపాల్స్ 24-37, కెరోసిన్ 25-37 డవలప్ రబ్బర్స్ 34-31 హిందూ మోటార్స్ 17-44, ఇండియన్ అల్యూమినియమ్స్ 36-56, ఇండియన్ కేబుల్స్ 3575, రోటాస్ 11-94 ఇ. కె 11-62 త్రిపూర్ ఉద్యోగ్ 11-44 టరిస్పా సిమెంట్ 14-00

కాన్స్లియార్టి సెక్యూరిటీలు:— 3 శాతం రు 30-1986-66-00 4 శాతం 1792-91-55, 4 శాతం పశ్చిమబెంగాల్ ప్రభుత్వం 30, 1968-98-65, 4 శాతం 1971-97-75, 4 శాతం 1969-98-80, 4 శాతం (రీపాక్) 1969-98-45

బ్యాంక్ యునైటెడ్ కమర్షియల్ 68-00 రైల్వే:- డెహ్రా రోటాస్ 12-50,

కాటన్స్:- భారత కామర్స్ 22-00 కామ్సార్ 7-12 జయశ్రీ 15-94.

బొగ్గుగనులు:- అమాల్ మేకేడ్ 25-00, ఈస్ట్ ఇండియా 81-50, కాకా కెట్ పత్రాగామ్ 119-00. బోరి 22-12

జనము మిల్లులు:- అగర్వాలా 11-69 ఆంగ్లో ఇండియా 220-50, చాంప్‌దని 24-12, చిత్తవలస 10-81, అంబైర్ 18-06, డల్ హౌసి 154-00, గాంధెస 15-94, ఖర్దా 19-37, మెఘ్నా 14-75, శ్రీ సజ్జన్ 23-87, న్యూ సెంట్రల్ 12-94, సెల్లిమ్సన్ 12-50, ట్రిపెడెన్సీ 5-69, రెలియన్స్ 9-87, రామేశ్వర 9-19 సూరా 23-25.

ఇంజనీరింగ్స్:-బిహారీ మెటల్ 10-06, భారతీయ ఎలక్ట్రిక్ 13-50, బయటి వేటి 33-13 కలకత్తా స్టీల్ 13-25 హిందీ వైర్ 9-87, ఇండియన్ వెయిట్ వాగాన్ 34-12 జెస్టోప్ 26—06 జె. కె. స్టీల్ 15—37, కుమార్ధుబి 9-44, సార్కల్ 2-50, వేవనల్ . బరన్ 5-81 దాల్మియా బరన్ 11-00 మిషిపరి మాన్యు ఫ్యాక్చరింగ్ 22-25

ఇతర కంపెనీలు:- మెటల్ బాక్సోరేవన్ 8-12, ఆశోక 7-62, కలకత్తా ఎలక్ట్రిక్ 14-87, న్యూ ఏషియాటిక్ 8-06, అల్యూమినియమ్ కార్పొరేషన్ 16-44, అంగెల్లాబ్రదర్స్ 24-00, ఆసియాటిక్ ఆక్సిజన్ 14-12, బంగ్ లారీ 252-00, కారన్ నిధి 5-81, బి ఐ.సి. 8-06 డైయర్ మీడ్ 28-50, ఈస్ట్ ఆసియా 9-12, ఎలక్ట్రిక్ కాస్ట్ 13-69, ఇండియన్ రేరంగ్ ఎలక్ట్రిక్ 14-25 బరత్ టైర్స్ 8-66, కాక్టర్ పాత్ లోహమాన్ 13-62 గుడ్‌ఇయర్ 30-00, హిందుస్థాన్ అల్యూమినియమ్ 13-72 ఇండియన్ ఆక్సిజన్ 27-00 హిందీ విట్రిఫైడ్ గ్లాస్ 16-50 ఇండియన్ ప్లాస్టిక్ 7-25 జాన్ యాస్ 87-00 కె. కె. సింథటిక్ మెటల్ 4-40 వేవనల్ ఇన్సులేటెడ్ వైర్ 24-12, వేవనల్ టుబాకో 11-62 రాలీస్ ఇండియా 124-00 వేవనల్ రబ్బర్ 12-19, సర్‌సిల్క్ 9-19, యూనియన్ కార్బయిడ్ 30-50 యూనివర్సల్ ఎలక్ట్రిక్ 10-00, యూనివర్సల్ కేబుల్ 11-19 ఉషా మార్టిన్ 15-94 ఇండో బర్మా పెట్రోల్ 21-94 అశోక్ పేపర్ 3-50, ఇండియా పేపర్ పల్ప్ 17-00 తిరామర్ 17-25 వేవనాయి 7-50; సిర్పూర్ 12-69 స్ట్రాపాడక్ట్ 10-00 ఇండియా స్టీమ్ షిప్ 6-78 పోర్డ్ 14-75

మగర్స్:- క్యామ్ 3-56 మ్యూసావన్ 4-19.

తేయాకు:- భారత 241-00 విష్ణుత్ 18-37 దారా టెర్రా 11-62 మెక్‌లియడ్ 28-62, గోపూర్ 15-87 గాంధ్ 7-94 వాంతవరి 119-00, వాటి ఎర్రా 8-75 పాసమరా 14-00, వాల్లిబారి 13-69, మెథోని 18-19 బిడకే 26-00 జలాయ్‌జావ్ 22-62 కకాటి 15-50

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు కొన్ని కంపెనీల వాటాలకు గిరాకీ పెరగగా మరికొన్నిటికి తగ్గింది.

ముగింపు ధరలు

దక్కన్ సూగర్స్ 10-41 బూమాటయన్స్ 2-68 కొచిన్ మలబార్స్ 6-10 కర్నాటకెమికల్ కాస్ 19-05, ఎవర్ లాని కాలి 4-35. పెరియకరమలై 3-65, లక్ష్మి 133-50, మధుర 32-50 సౌత్ ఇండియా బ్యాంక్స్ 133-00 తిరువాన్కూర్ రేయన్స్ 24-50. అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-30 అశోక్ లేలాండ్స్ 7-55 దాల్మియా సిమెంట్స్ 12-40, ఇండియా సిమెంట్స్ 5-73 మెట్టూర్ కెమికల్స్ 13 60

కొత్తగా జాబితా, సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వరుణాలు 4 1/2 శాతం 1985-100-00, 4 1/2 శాతం 1986- 0-00 మద్రాస్ ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం 1970-98-60 4 1/2 శాతం 1974-99-35, 4 1/4 శాతం 1972- 98-55

బ్యాంకులు:-ఇండియన్ 158-10, ఇండియన్ ఓవర్‌సీస్ 146-50 పంజాబ్ నేషనల్ 18-87

మగర్స్:- ఆంధ్రా 17-36, కాపేరి 175-00 ఇ. ఐ. డి 36-87, కె. సి. పి 23-90, మైసూర్ 46-75

రబ్బర్:-కైలాస్ 6-11 మలంకరా 16-00, రాజగిరి 18-60. వైకుండమ్ 30-50.

తేయాకు:-దేవకోలా 24-39 హైలాండ్ 11-37 హైలాండ్ 14-40 నాన్‌సన్ 28-37. పార్కిసైడ్ 28-15 సిల్ మెడ్ 20-90, యునైటెడ్ నీలగిరి 28-95.

తేయాకు, కాఫీ:-చం కాసిక్ 4-47, కిల్కొటగిరి 5-45, వాటర్‌ఫాల్ 2-40 కాఫీ:-కాఫీలాండ్స్ 14-87, రాజేంద్ర 9-80.

టెక్స్‌టైల్స్:- కోయంబత్తూర్ ఉలన్ 281-00 బకింగ్‌హామ్స్ 269-00, కోయంబత్తూర్ కాటన్ 167-00, కోయంబత్తూర్ వగ్గనీర్ 258-50 ధనలక్ష్మి 203-00. మెట్టూర్ 277-00, ప్రీమియర్ 281-00, వసంత్ 276-00 వెంకటేశ 150-00.

సిమెంట్స్:- బిరిప్సా 13-82, కెమికల్స్:- ఫాక్ట్స్ 6-40, తిరువాన్కూర్ కెమికల్స్ 16-90. ట్రావన్‌కోర్ స్టాండర్డ్ మోటార్స్ 11-40, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 213-00. ఇతర కంపెనీలు,- బిన్నీ 297-00, కార్బోరాండం 183-50, మద్రాస్ రబ్బర్ 14-50, పాకిస్ కన్సెంట్రేట్ 3-35, రాలిస్ 125-00 యునైటెడ్ బ్రెవరీస్ 35-00 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 194-50

నూనె ధరలు

హైదరాబాద్ మార్కెట్‌లో వేరుశనగనూనె అక్టోబర్, డిసెంబరు బాయి దాల వ్యాపారం అసలు జరగనేలేదు వేరుశనగ పిండి సెప్టెంబరు, జనవరి బాయిదా వ్యాపారంకూడా జరగలేదు

ఆముదాలు 62-00. ఆముదం 18-00, వేరుశనగలు 86-00, వేరుశనగనూనె 19-37, వేరుశనగపిండి 26-00.

బొంబాయి మార్కెట్

ముగింపు ధరలు:- ఆముదాలు మార్చి బాయిదా 166-25, సెప్టెంబర్ బాయిదా 163-00. వేరుశనగలు జనవరి బాయిదా 217-37. వేరుశనగ పిండి జనవరి బాయిదా 379-00, అవిశగింజలు సెప్టెంబర్ బాయిదా 37-87. మార్చి బాయిదా 36-60 ప్రత్తిగింజలు జనవరి బాయిదా 96-25

బొంబాయి పత్తి

ముగింపు ధరలు:- మొగలాయి బరిల్లా

భుట్టో పెకింగ్ రహస్య దూత?

మెక్సికన్ పత్రికల ప్రశ్న

మెక్సికో, సెప్టెంబర్ 26

పాక్ విదేశాంగమంత్రి భుట్టో కమ్యూనిస్ట్ చైనా రహస్యదూత అయి ఉండవచ్చునా అన్న సందేహాన్ని మెక్సికన్ వార్తా పత్రికలు వెలిబుచ్చాయి.

ఆసియా, ఆఫ్రికా, లండన్ అమెరికా రాజ్యాల విదేశాంగమంత్రులసమావేశం ఏర్పాటు చేయాలని భుట్టో చేసిన ప్రతిపాదనను గురించి వ్యాఖ్యానిస్తూ, లాటిన్ అమెరికా దేశాల ప్రజలకు చైనా ప్రజలకు మధ్య మరింత పన్నిహిత సహకారాన్ని పాదించడానికే ఈ ప్రతిపాదనచేసి ఉండవచ్చునని మెక్సికన్ పత్రికలు వ్యాఖ్యానించాయి.

మహారాష్ట్ర హోటళ్లలో రేట్లు 20 శాతం పెంచడానికి నిర్ణయం

పర్యటనకు కార్మిక సంఘాల సంకల్పం

బొంబాయి, సెప్టెంబర్ 26 పి. టి. ఐ.

బొంబాయిలోని అన్ని హోటళ్లలోను టీ, కాఫీ, పొగాకు మొదలైనవి అన్నిరకాల పానీయాలపై 20 శాతం ధరలు హెచ్చించడానికి మహారాష్ట్ర హోటళ్ల సమాఖ్య అనుమతించింది సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. టి. ఐ. విలేకరికి తెలిపారు

కాకతీయ మెడికల్ కాలేజికార్మిక వివాదంపై సంప్రతింపులు

వరంగల్, సెప్టెంబర్ 26

కాకతీయ మెడికల్ కాలేజి ఉద్యోగులు సంస్థపాలకవర్గం మధ్య వచ్చిన కార్మిక వివాదంపై కాలేజినిర్వహించే సంఘం కాయకారవర్గం నిన్న వరంగల్ కలెక్టరుతో రెండు గంటలపేపు సంప్రదింపులు జరిపింది ఈ కాయకారవర్గంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ప్రముఖులు కె ఎం కాన్, మహమ్మద్ ఫజల్ ఉన్నారు. కాలేజి ఉద్యోగులసంఘం, ఐ ఎన్. టి. యు. సి కి అనుబంధ సంస్థగా ఉన్నది.

వరంగల్ కలెక్టర్ శ్రీ కె మల్లారావు తమను కలుసుకొన్న ప్రతినిధులతో మాటాడుతూ వ్యక్తిగౌరవాన్ని పాటించవలసిన అవసరమెంతైనా ఉన్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

మెడికల్ కాలేజి సిబ్బంది సంఘాన్ని నిషేధించే ఉద్దేశాన్ని సంస్థ ప్రిన్సిపాల్ తెలివినందుకు నిరసనగా కాలేజి ఉద్యోగులు గత మంగళవారం వాడుసగర ముఖ్య వీధులలో ఊరేగింపు జరిపారు. కాలేజి అవరణ మండి ప్రారంభమైన ఈ ఊరేగింపు వరంగల్ జిల్లా కలెక్టరునివాసం వరకు పొగి అక్కడ బహిరంగ సభగా మారింది. కాలేజి ప్రిన్సిపాల్ అనుసరిస్తున్న వైఖరి పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ ఈ వివాదంలో జోక్యం కల్పించుకొని పరిస్థితులను సర్దుబాటు చేయవలసిందని సిబ్బంది సంఘ అధ్యక్షులు ప్రభుత్వానికి కలెక్టర్‌కు సభలో విజ్ఞప్తి చేసారు కాలేజి ప్రిన్సిపాల్ తాను అవలంబించిన ప్రస్తుత విధానాన్ని మార్చుకొనకపోతే ఈ నెల 30వ తేదీనుండి నిరాహారదీక్ష ప్రారంభిస్తామని సిబ్బంది సంఘ అధ్యక్షులు తెలిపారు.

కాలేజి ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు ఇబ్బందుల పరిష్కారానికి తాము సహాయపడగలమని కలెక్టర్ యూ వి యస్ వాయకులు హామీయిస్తూ వచ్చే శనివారం 28వ జరిగే కాలేజి పాలకవర్గ సమావేశం వరకు నిరాహారదీక్ష కాయి కాకుండా చేయవలసిందని చెప్పారు. నవంబరులో జరిగే కాలేజి పాలకవర్గ సమావేశంలో సిబ్బంది సంఘం తెలిపిన కోర్కెలను సభ్యుల దృష్టికి తెస్తామన్నారాయన.

బి.ఇడి ఉపాధ్యాయులకు పూర్తి జీతాలు ఇవ్వాలని అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ఎ. ఎస్ ఎస్)

గవర్నమెంటు ట్రయినింగు కాలేజి (పెక్టర్) రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ సమావేశం నిన్న రోజున యిక్కడ జరిగింది. 1956వ సంవత్సరం నవంబరు నెల ఒకటవ తేదీ తరువాత ఉద్యోగాలలకు నియమించిన బి.ఇడి ట్రెయినింగు అయిన ఉపాధ్యాయులకు, ఆయా పాఠశాలల యాజమాన్యపు పద్ధతితో నిమిత్తం లేకుండా, విద్యాశాఖ పూర్తి జీతములు ఇవ్వాలని సమావేశంలో అభ్యర్థించారు.

ఇందునిమిత్తం వెచ్చించవలసిన సొమ్ము, విద్యావసరముల కొరకు ప్రభుత్వం అదనంగా కేటాయించిన రు. 20 లక్షలు మంచి వినియోగించవచ్చునని ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ వి.వి రావు వారి ఎం, ఎల్. సి. అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుల కోరికలను గురించి శ్రీ కె. వి యోగీంద్ర, శ్రీ వి. కృష్ణారావు ప్రసంగించారు. యస్. టి. యు (కాని ఉపాధ్యాయుల యూనియన్) రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్‌కు అనుసంధానంచబడి సంస్థ, మాతనంగా బి ఇడి శిక్షణ పొందుతున్న వారికి ప్రభుత్వం వెలకు రు90లు స్టైపండు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. పబ్లిక్ వర్కిమ కమిషన్ చేత ఎన్నుకొనబడిన అభ్యర్థులను మరికూడా ప్రభుత్వం, వారు శిక్షణ పొందిన తరువాత తగ్గ సంవత్సరాలు ఉద్యోగం చేసేటట్టు బాండు వ్రాయించుకుంటుంది అయితే సరిసమానంగా స్టైపండు యివ్వాలని కోరారు.

యఫ్. టి. యు. కార్యవర్గం

అధ్యక్షుడు శ్రీ వి ఎల్. నరసింహారావు, ఉపాధ్యక్షులు కుమారి సూర్యకాంత, కార్యదర్శి శ్రీ ఆర్ చంద్రమౌళీశ్వరరావు సంయుక్త కార్యదర్శి: కుమారి విజయలక్ష్మి, కోశాధికారి: బ్రదర్ జార్జి.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త
ఫోన్: 41256

100కిలోగ్రాముల తూకం

బుధవారం 26-9-63

పప్పుబియ్యంలోకి	64-00	76-00
దొడ్డు బియ్యం	52-00	54-00
గొట్టె బియ్యం	49-00	50-00
అక్కులు	68-00	80-00
ఇతర రకాలు	52-00	58-00
ఢిల్లీలోగాలు	64-00	66-00
తెల్ల జొన్నలు	40-00	44-00
చట్టి జొన్నలు	29-00	33-00
పచ్చ	82-00	84-00
సమపు	130-00	152-00
పెద్ద కందులు	68-00	75-25
ఎర్ర కందులు	62-00	70-00
పెసలు కొ.	37-00	43-00
మినుములు	57-00	60-00
సెనగలు	50-00	51-00
ఉలవలు	29-00	30-00
తెల్లం	112-00	120-00
మిర్చి	180-00	250-00
చింతపండు	30-00	70-00
ఉల్లిగడ్డ	23-00	30-00
గోధుమలు	58-00	65-00
మక్కగోధుమలు	55-00	57-00
కుసుమలు	48-00	49-00
నువ్వులు	85-00	95-00
యిలాతి పలుకు	80-00	87-00
పెద్ద యిలాతి	112-00	116-00
ఆముదాలు	58-00	60-00
పత్తిగింజలు	33-00	35-00
మూనె	19-50	
పెద్ద కందిపప్పు	93-00	94-00
చిన్నకందిపప్పు	86-00	90-00
మినప పప్పు	83-00	86-00
పెసర పప్పు	59-00	61-00
సెనగ పప్పు	55-00	61-00
పిరిపెసర పప్పు	74-00	75-00
లంకపప్పు	52-00	53-00
నిధయాలు	55-00	54-00
ఇలాతి కాయ	38-00	42-00

బొంబాయి మార్కెట్

బుధవారం 25-9-63

బులియన్ వెండి	285-50
రాగిముక్క	580-00
సీసం	206-00
తగరం	256-00

ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా అశోక్ మెహతా నియామకంపై అధికారప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 (పి. టి. ఐ)

శ్రీ అశోక మెహతాను ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా నియమించినట్లు నేడు అధికార రీత్యా ప్రకటన వెలువడింది.

రెండు మాసాలలోపల ఆ పదవికి ఎనుమంది తిరిగివచ్చిన తరువాత పదవీ స్వీకారం చేసారు.

శ్రీ మెహతా వచ్చేవరకు కమిషన్ సీనియర్ సభ్యుడు శ్రీ వి యం త్రివేదీ తాత్కాలికంగా డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు

మాజీ డిప్యూటీ చైర్మన్ శ్రీ టి యల్ వంధా కమిషన్ సభ్యులుగా ఉంటారు

ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ వి ఆర్. గాడ్గిల్ కూడా సభ్యులుగా ఉండడానికి ప్రధాని ఆహ్వానించారు.

బొంబాయి రేవుకు "విశ్వమాయ" ఆగమనం

బొంబాయి, సెప్టెంబర్ 26

భారత ప్రభుత్వ నౌకాసంస్థ వారి "విశ్వమాయ" అనే 12800 టన్నుల సరుకు రవాణా నౌక యీ ఉదయం బొంబాయి చేరింది. అమెరికా నుండి భారతదేశానికి సరుకు రవాణా చేయడానికి ప్రారంభంచేస్తూ వచ్చిన తొలినౌక యిది.

ఓ... నా జీవ శిల్పసుందరి
నేను డోయ్ ఈ రోజుమీకిఅతకవిత్వం
ఎక్కడను దొరకనిది?
నాతి చూచిన పురుషస్వచిత్రంనుండి

రోజు 3 ఆటలు: 2-30 6-00, 9-30

"హామైసిన్"

పూనా, సెప్టెంబర్ 26

పెక్కు రకాల చర్మ వ్యాధులకు చికిత్సకు ఉపకరించే "హామైసిన్" అనే కొత్త మందును ప్రత్యేకంగా భారతదేశం తయారుచేస్తోంది.

పింప్రీవద్ద ఉన్న హిందూస్తాన్ ఆంటిబయోటిక్స్ అనే ప్రభుత్వ రంగంలోని సంస్థ తయారుచేస్తోన్న ఈ కొత్త మందు ఇప్పుడు అభ్యసిస్తున్న ఇతర రకాల ఔషధాలన్నిటికంటే శక్తివంతమైనది.

యు. పి. మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోమంత్రివర్గాల నిర్మాణ సమస్య

శ్రీ సంజీవయ్యతో సుచేతా మిశ్రాల సమాలోచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 యు ఎన్ ఐ

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ శాసన సభా కాంగ్రెస్ పార్టీ నూతన నాయకులు శ్రీ డి. పి. మిశ్రా, శ్రీమతి సుచేతా కృపలానీ తమ తమ రాష్ట్రాలలో మంత్రివర్గాల నిర్మాణం విషయమై నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్యతో సమాలోచనలు జరిపారు.

ఈ ఉభయ రాష్ట్రాల నాయకులు రేపు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుంటారు. పార్లమెంటరీ కమిటీలో పాల్గొంటారు. ప్రధానిని కలుసుకోవడం, పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొనడం మంత్రుల పేర్లవిషయమై తుది నిర్ణయం గైకొనడానికేనని తెలుస్తున్నది.

శ్రీ సంజీవయ్యకు తాను మంత్రుల జాబితాను సమర్పించానని, తుదినిర్ణయం గైకొనడం ఆయన బాధ్యత అని శ్రీ డి. పి మిశ్రా పత్రికా ప్రతినిధులతో అన్నారు.

మంత్రులుగా నియమిస్తానని తాను ఎవ్వరికీ వాగ్దానాలు చేయలేదని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో మాత్రం గా పర్వదే మంత్రివర్గం పూర్వపు మంత్రివరంగంలే చిన్నదిగా ఉండగలదని నిజాయితీ పరులను, మేధావులైనవారిని మంత్రులుగా ఉండగలరని శ్రీమతి సుచేతా చెప్పారు.

శ్రీమతి సుచేతా రెండువర్గాలకు చెందినవారనికూడా మంత్రులుగా నియమించగలరని తెలుస్తున్నది.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆచార్య కృపలానీని ఆమె చూచి వచ్చారు.

హైదరాబాద్ జిల్లా పల్మకల్‌లో ఈ నెల 25న పశువైద్యశాలకు పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అహమద్ అలీఖాన్ ప్రారంభోత్సవం చేశారు.

గోపాలరెడ్డికి నెల్లూరులో ఘన స్వాగతం

నెల్లూరు, సెప్టెంబర్ 26

కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మాజీమంత్రి శ్రీ దెబ్బాడ గోపాలరెడ్డి నిన్న ఉదయం నెల్లూరు వచ్చినప్పుడు ఆయనకు నెల్లూరు రైల్వే స్టేషన్‌లో ఘనంగా స్వాగతమిచ్చారు.

శ్రీ గోపాలరెడ్డికి సాగతమివ్వడానికి పురప్రముఖులు పెక్కు మంది స్టేషన్‌కు వెళ్ళారు. ఆయన రైలు దిగిన వెంటనే పలువురు ప్రముఖులు ఆయనను పువ్వులు మాలాలంకృతుణ్ణి గావించారు.

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అన్నం సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ డి లక్ష్మణగుప్త వైస్ చైర్మన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ యన్. చంద్రశేఖరరెడ్డి, కలెక్టరు శ్రీ ఎమ్ వి రాజగోపాల్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి.వి కృష్ణాచార్యులు, కాంగ్రెస్ శాసన సభ్యులు, మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులు శ్రీ గోపాలరెడ్డికి స్వాగతమిచ్చారు.

చవాన్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

నంటే ముఖ్యమంత్రి విశ్వాసాన్ని చూరగొన్నవ్యక్తి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉండాలని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు నివేదించినట్టు తెలుస్తున్నది.

పి సి సి ఉపాధ్యక్ష పదవులలో ఒకదానిని, కార్యదర్శి పదవులలో ఒకదానిని ఇవ్వడంద్వారా ప్రతికూలవర్గం వారికి చోటు చేయడానికి అధికారవర్గం వారు సిద్ధంగానే ఉన్నారు.

అయితే శ్రీ బ్రహ్మయ్యగారు చేసిన ఈసూచన ప్రతికూలవర్గంవారికి ఆమోదయోగ్యంగా కనపించలేదని తెలుస్తున్నది. ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్ష పదవుల పదవీ ఉభయ వర్గాలకు ఆమోదయోగ్యమైన రాజీమార్గాన్ని అనుసరించే జరుగుతుంది కనుక, పి.సి.సి అధ్యక్షుడుగా ఎవరు ఎన్నికలేస్తారో ఆ వ్యక్తి ఎవరైనా ముఖ్యమంత్రితో సహకరించి తీరవలసిన పరిస్థితి ప్రతికూలవర్గంవారి వాదనలో ముఖ్యాంశం.

దక్షిణ వియత్నామ్ పరిస్థితి

పశ్చిమ రాజ్యాలు జోక్యం చేసుకోవాలని కాంబోడియా విదేశాంగ మంత్రి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 26

దక్షిణ వియత్నామ్‌లో బౌద్ధులపై హింసాకాండను అరికట్టే నిమిత్తం పశ్చిమరాజ్యాలు జోక్యం కలుగ చేసుకోవడం అవసరమని కాంబోడియా విదేశాంగమంత్రి నిన్న జనరల్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

జెనీవా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల ఆగ్నేయాసియాలో తీవ్ర ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు.

దక్షిణ వియత్నామ్‌లో బౌద్ధ భిక్షువులను హత్య చేస్తున్నారని, జైళ్ళలో చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు.

దక్షిణ వియత్నామ్ సేనలు కాంబోడియా సరిహద్దుపై దాడి జరిపినవని వియత్నామ్ విమానాలు తమ గగనసీమను అక్రమించినవని కూడా ఆయన అన్నారు.

లోకల్ రైళ్ళ రాకపోకలలో తాత్కాలిక మార్పులు

సికింద్రాబాదు డివిజనల్ సూపరింటెండెంట్ ప్రకటన

సికింద్రాబాదు, సెప్టెంబర్ 26

సికింద్రాబాదు రైల్వేస్టేషను మీటర్ గేజ్ యార్డులో రైళ్ళ రాక పోకలను మరమ్మతుచేసే పరికరాలు అభివృద్ధిచేయబడుతున్నందున లోకల్ రైళ్ళ బయలుదేరడంలోను, గమ్యస్థానం చేరడంలోను కొన్ని మార్పులు చేయవలసి వచ్చిందని సికింద్రాబాదు డివిజనల్ సూపరింటెండెంటు తెలియజేస్తున్నారు.

ప్రస్తుతం అమలులోఉన్న మెకానికల్ సిగ్నలింగు పద్ధతి మార్చి కలర్ లైట్ సిగ్నలింగు పద్ధతిని ప్రవేశపెట్టబడుతున్నందున కొన్ని రోజులపాటు కేబిన్ పని జరుగదు.

దీనివలనగా లోకల్ రైళ్లలో ప్రయాణంచేసేవారు సికింద్రాబాదు స్టేషనులో రైలు మారవలసి వస్తుంది అంటే బొల్లారం వైపునుండివస్తూ కాచిగూడా ఫలక్‌నుమా వెళ్ళే వారు సికింద్రాబాదు స్టేషనులో బండి మారాలి, అదేవిధంగా కాచిగూడా వైపు నుండివస్తూ బొల్లారం వెళ్ళే ప్రయాణీకులు కూడా సికింద్రాబాదు స్టేషనులో బండి మారాలి.

ఈ మార్పు కారణంగా విద్యార్థులకు, ఫీసులకు వెళ్ళేవారికి, కార్మికులకు రద్దీ సమయాల్లో ఇబ్బంది కలుగుకుండుటట్టుగా రైళ్ళ రాకపోకలవేళలుకూడా మార్చబడినాయని ఈ లోకల్ రైళ్ళ రాకపోకలను సూచించే వివరణపట్టీలు అన్నిలోకల్ స్టేషన్లలోనూ ప్రకటించబడినాయనీ డివిజనల్ సూపరింటెండెంటు వాస్తున్నారు.

ఈ నెల 28 తేదీనుండి ఈ మార్పులు అమలులోకి వస్తాయి. ఒకవారంలోగా ఈమార్పులు పూర్తి చేయబడగలవు. ఈ అసౌకర్యానికాలు విచారిస్తున్నామనీ, అనుకున్నదాని కంటే ముందుగానే పని పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తామనీ, ఈ విషయంలో ప్రజలు తమతో సహకరించవలసిందనీ ఆయన కోరుతున్నారు. పని పూర్తిగాగానే లోకల్ రైళ్ళు యథావకారం నడవగలరని కూడా తెలుపుతున్నారు.

డబుల్ డెకర్ క్రిందపడి సురక్షితంగా బయటకువచ్చిన దూడ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26

డబుల్ డెకర్ బస్సు క్రింద పడికూడా అదృష్టవశాత్తున సురక్షితంగా బయటపడ్డ ఒక ఆవుదూడ పేడక్కడ పలువురిని సంభ్రమాశ్చర్య భరితులను చేసింది.

ఎ. పి. జెడ్ 8926 నెంబర్ డబుల్ డెకర్ రాత్రి 12-30 గంటలకు అల్వాపుర్లీక్ శాక్ టవర్ చౌరస్తావద్ద స్టేషన్ వైపు వెడుతూ మలుపు తిరిగి వస్తుండగా రోడ్డుపై పడుకొనిఉన్న ఆవుల గుంపుపై వెళ్ళినది. ఆవులు లేచివెళ్ళిపోయాయి కదా అని డ్రైవర్ బస్సు పోనిచ్చాడు కాని వాటి వెనుక పడుకొని ఉన్న దూడ అయినకు తనపరమేదూడనుగమనించి డ్రైవరు బ్రేకు వేసేసరికి బస్సు సరిగా దూడపైకి వచ్చి ఆగినది ఇక తలో దూడకూడా బస్సు అడుగున లేచినిల్చున్నది. కండక్టరు ప్రయాణికులు క్రిందికిదిగి దూడను బయటికిపంపే ప్రయత్నం ప్రారంభించారు. దానివెళ్ళేవారు కూడా పలువురు ఆగిపోయారు చివరకు ఇద్దరుముగ్గురు బస్సుక్రిందకు జొరబడి దూడను బలవంతంగా పడగొట్టి కాళ్ళుపట్టి బయటికి తీశారు. దూడకు గాయాలేమీ తగలలేదు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, A.M.E., Editor: Gora Sastry.

కలకత్తా సమీపాన కిరోసిన్ రవాణా పడవలలో ఘోరఅగ్నిప్రమాదం

కలకత్తా, సెప్టెంబర్ 26 (పి.టి.ఐ)

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలో హుగ్లీ నదిరేవు బిడ్‌బిడ్ వద్ద ఒక పెద్ద పడవ, పెక్కు చిన్న లోటులలో ఉన్న కిరోసిన్ పెట్రోల్ బేరల్స్ నిప్పంటుకొని మంటలు చెలరేగగా అగ్నిమాపకదళాలకు చెందిన 70 మంది సుమారు రెండు గంటలపాటు అగ్నిజ్వాలలతో హోరాహోరీ పోరాడవలసివచ్చింది.

నిన్నరాత్రి సంభవించినట్టు అగ్నిప్రమాదంలో అగ్నిమాపక సిబ్బందితో సహా పలువురికి స్వల్పంగా గాయాలు తగిలినవని అధికారి వివరించారు.

చిన్నలోటులలో అగ్నిప్రమాదం చెలరేగింది మండుతున్న లోటు ఒకటి అక్కడకు సమీపంలో నే వేలాది కిరోసిన్ డ్రమ్ములతో నిండిన పెద్దపడవను ఢీకొన్నది. ఆ పడవలోని డ్రమ్ములకు నిప్పంటుకొని పేలినవి.

హుగ్లీ నదిపై ఇంతటి అగ్నిప్రమాదం ఇటీవల సంవత్సరాలలో ఎన్నడూ సంభవించలేదని అధికారులు పేర్కొంటున్నారు.

అగ్నిప్రమాద కారణాలపై దర్యాప్తు జరుగుతున్నది.

నల్లగొండ జిల్లాలో గ్రంథాలయాల వ్యాప్తికి కృషి

నల్లగొండ, సెప్టెంబర్ 26 ఎ.ఎస్.ఎస్.

1968-69 వ సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టువద్ద, హుజూర్‌నగర్, దేవరకొండలలో ఒక్కొక్క శాఖా గ్రంథాలయాన్ని స్థాపించాలని నిర్ణయించినట్టు నల్లగొండ స్థానిక గ్రంథాలయ అధికారి శ్రీ బాలకృష్ణారెడ్డి చెప్పారు.

నల్లగొండ జిల్లాలో లైబ్రరీలు వ్యాప్తికి ఈ సంవత్సరం రు. 57,100లు వెచ్చిస్తారని ఆయన అన్నారు.

గిజెంగా విడుదల కోరుతూ ప్రదర్శనలు

లిమోసాల్ (ఐ.టి.ఐ) సెప్టెంబర్ 26

గిజెంగాను విడుదల చేయాలని కోరుతూ 200 మంది చేసిన ప్రదర్శనలలో 7 గురు పౌరులను పోలీసులు అరెస్టు చేశారు. ఆ తరువాత ప్రాసిక్యూటర్ జనరల్ ఆదేశాలపై విడుదల చేశారు.

బాయిలర్ ప్రేలుడులో 11 మంది మరణం

7 మందికి గాయాలు

టోకియో, సెప్టెంబర్ 26 ఎ.ఎఫ్.పి.

కోబెలో, ఒక ఫ్యాక్టరీలోని బాయిలరు ప్రేలుడులో పదకొండు మంది మరణించారు. ఏడుగురికి బాగా ఒళ్ళు కాలి గాయాలు తగిలాయి.

బాయిలరు పగిలినప్పుడు తప్పిపడ్డ మంటలకి, ఆ ఫ్యాక్టరీ, దాని ప్రక్కనే వున్న స్టీలుమిల్లు దగ్గమైపోయాయి.

27 వ వారం!

బసంత్ . రాజరాజేశ్వరి

హైదరాబాద్ వరంగల్

నేడే జంట నగరాలలో ఉదయం 11 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

సాగర్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్ | లక్ష్మి వరంగల్ | మోహన్ నిజామాబాద్

ఆటల సమయాలు: 11-00, 2-30, 6-00, 9-30

నేడే మధ్యాహ్నం 12 గంటలకు విడుదల!

సదాశివ చిత్ర వారి

బేగానా

నిర్మాత దర్శకుడు సదాశివ జె. రావ్‌కవి | సంగీతం నవన్ జగ్ మోహన్

నటీనటులు ధర్మేంద్ర, సుప్రియ, శైలేష్‌కుమార్, మాధవి, బద్రీప్రసాద్, సునీల్‌కుమార్, మాస్టర్ రాజు, మాస్టర్ అనిల్, బాబ్బా, అగా

రాయల్ - హైదరాబాద్ అలంకార్ - సికిందరాబాద్

శుక్ర, శని, ఆదివారం రోజు 4 ఆటలు: 12-00 3-15, 6-30, 9-30

— శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్ —

శుక్రవారం అక్టోబరు 4వ తేదీన విడుదల!

అత్తా లోకికోసలా పెట్టిన ఆరగ్గలరి శాపగారి పానుభూతి వున్నప్పటికి పాదాలముందు ప్రాణార్పణ చేసిన కుసంస్కారహీనుని భర్తను ప్రేమించి సేవించిన పతివ్రత పరమ ధర్మగాథ.....

గోకుల్ ప్రొడక్షన్స్ వారి

తిరుపతమ్మ కథ

నిర్మాత: డి. కృష్ణమూర్తి | దర్శకత్వం: బి. ఎల్. నారాయణ | సంగీతం: పామర్తి

నటీనటులు: ఎన్.టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన, హేమలత, సూర్యకాంతం, మిక్కిలినేని, చదలవాడ

కవుల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికిందరాబాద్

శుక్ర, శని, ఆదివారాలలో రోజు 4 ఆటలు: 11-30 2-30 6-00, 9-30 | రోజు 3 ఆటలు: 2-30, 6-00 9-30

శ్రీరామా - వరంగల్

శుక్ర, శని, ఆదివారాలలో రోజు 4 ఆటలు — పూర్ణ రిలీజ్ —